నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 29, మే 2024 16 పేజీలు



# కౌంటింగ్ గోప్యతను కాపాడాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



16లో...



# లెక్కలేస్తున్న నేతలు

- అభ్యర్థుల గెలుపు ఓటములపై అంచనాలు
- బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం
- పందాలు కాస్తున్న పార్టీల శ్రేణులు

ప్రభాతవార్త, సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికలు ముగిసిన పక్షం రోజుల్లో నల్లగొండ ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13న జరిగిన సంగతి తెలిసింది. పోలింగ్ తర్వాత నాలుగైదు రోజులు అభ్యర్థుల గెలుపు ఓటములపై చర్చ కొనసాగింది. నలుగురు కూడిన చోట ఫలితాలపైనే చర్చించి పందాలు కాసేందుకు సిద్ధపడ్డారు. పలు పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై చర్చిస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల గడువు, ఆ తర్వాత ఉప సంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించారు. పది రోజులపాటు లోక్‌సభ అభ్యర్థుల భవితవ్యంపై చర్చించడం మానేసి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని రాజకీయ పక్షాల నాయకులు దృష్టి సారించారు. ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగానే నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు.



వివరాలు 2లో..



# రైతును చిత్తు చేస్తున్న నకిలీలు

- ఇష్టారాజ్యంగా వెలుస్తున్న దుకాణాలు
- పర్మిషన్లు కొన్ని దుకాణాలకే
- వ్యవసాయ సీజన్ వస్తున్న రైతులకు అవగాహన కరువు
- షాపులలో అధికారుల తనిఖీలు శూన్యం
- ఉన్నతాధికారులు ఆదేశాలు బేఖాతర్

చింతలపాలెం , ప్రభాతవార్త : ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప రైతుల బతుకులు మారడం లేదు. రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమం ధ్యేయమని చెప్పుకొని అధికారం చేజిక్కిన ఏ ప్రభుత్వం అయినా నకిలీ విత్తనాలు నియంత్రించేలా చర్యలు చేపట్టడంలో, పంటలకు గిట్టుబాట ధర కల్పించడంలో రైతులకు మొండి చేయి చూపిస్తున్నారనే విషయంలో అతిశయోక్తి లేదు. వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు ప్రకృతి ప్రకోపానికి బలవడం ఒక ఎత్తయితే, రైతే లక్ష్యంగా మోసాలకు పాల్పడే అక్రమార్కుల చర్యలతో రైతులు పీకల్లోతు కష్టనష్టాలలో కూరుకుపోతున్నారు. దుకాణాలలో రైతులకు విత్తనాలను అప్పుగా ఇవ్వడం వల్ల వారు అక్కడే తీసుకొని నకిలీల బారిన పడుతున్నారు.



2లో...

## జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో

# ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

అర్హత లేని ఏజెంట్ల ద్వారా పనులు చేయిస్తున్న అధికారులు
పట్టుబడిన ఆరుగురు ఏజెంట్లు నగదు,రికార్డులు స్వాధీనం



నల్లగొండ అర్బన్, మే 28, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఆర్డిఏ కార్యాలయాల్లో ఏసిబి అధికారులు మెరుపు దాడులు నిర్వహించడం కలకలం రేపుతుంది. దీంట్లో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో అనేక అవకతవకలు అక్రమాలు జరుగుతున్నాయని అన్న ఫిర్యాదులపై రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మంగళవారం నల్లగొండ ఏసీబీ డిఎస్పీ జగదీష్ చందర్ డిటిసి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 12 ఏళ్ల తర్వాత ఆర్డిఏ కార్యాలయంలో జరుగుతున్న ఈ ఆకస్మిక తనిఖీలలో పలువురు ఏజెంట్లను, కీలక పత్రాలను పలు కీలకపాత్రాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కౌంటర్లలోని ఉద్యోగుల వద్ద లెక్కలు చూపని నగదు లభ్యమైనట్టు తెలుస్తుది.

2వ పేజీలో...

# లెక్కలేస్తున్న నేతలు

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పూర్తి కాగానే ఇక లెక్కలపై దృష్టి పెట్టారు. ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులైన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష‌న రెడ్డి, బీజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మధ్య తీవ్ర పోటీ జరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. అయ్యా పార్టీల శ్రేణులు మాత్రం తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడంటే తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు. చర్చలు, మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరి పందాలు కాసుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రస్తుతము అభ్యర్థుల గెలుపు ఓటములపై అంచనాలతో పాటు పందాలు కాస్తున్నారు. ఒకవైపు లోక్‌సభ మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపై పందాల పర్వం కొనసాగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ప్రస్తుతము అభ్యర్థుల గెలుపు ఓటమిలపై అంచనాలు వేస్తూ ఎవరికి తోచిన లెక్కలు వారు చెప్పున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ అభ్యర్థులు రఘువీర్ రెడ్డి, ప్రేమ్ కరణ్ రెడ్డి పోటీ చేశారు. బీఆర్ఎస్ నుండి కృష్ణారెడ్డి, క్యామ మల్లేష్ పోటీ చేశారు. బీజెపి నుండి శానంపూడి సైదిరెడ్డి, నర్సయ్య గౌడ్ పోటీ చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల గెలుపు ఓటమిలపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమై జూన్ 7వ తేదీ వరకు కౌంటింగ్ కొనసాగే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం అధికంగా నమోదయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పురుషుల ఓటింగ్ శాతం అధికంగా నమోదయింది. దీంతో ఓటింగ్ శాతానికి అనుగుణంగా వివిధ పార్టీల శ్రేణులు అభ్యర్థుల గెలుపు ఓటములపై అంచనాలు వేస్తున్నారు. వరుస ఎన్నికలతో బిజీ బిజీగా సమయాన్ని గడిపిన ఆయా పార్టీల శ్రేణులు వారం రోజులపాటు విశ్రాంతి తీసుకుని కౌంటింగ్‌కు సమాయత్తం అవుతున్నారు. ఈ లోపు నలుగురు కూడిన చోట లెక్కలు వేస్తూ చర్చలు చేస్తూ అభ్యర్థుల గెలుపు ఓటమిలపై అంచనాలకు వస్తున్నారు. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లపై డబ్బు ప్రభావాన్ని చూపడంతో ఖచ్చితమైన అంచనాలకు రాలేకపోతున్నాయి. కాంగ్రెస్ మాత్రం తమ అభ్యర్థిగా గెలుస్తాడని పూర్తి ధీమాతో ఉంది. బీఆర్ఎస్ కూడా ఓటర్లపై డబ్బు ప్రభావాన్ని చూపిన నేపథ్యంలో సిట్టింగ్ స్థానాన్ని గెలుచుకుంటామని ధీమాను వ్యక్తం చేస్తుంది. బీజెపి కూడా నిరుద్యోగులంతా తమకే అనుకూలంగా ఉన్నారని, ఓట్లు వేశారని తమ గెలుపును ఆపలేరని బీజెపి అంటుంది. దీంతో ఖచ్చితమైన అంచనాకు రాలేకపోతున్నారు. ఫలితాలు ప్రకటించి కేంద్రంలో కొత్త ప్రభుత్వము కొలువు తీరగానే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ఎన్నికల వేడి రాజుకుంటుంది. ప్రభుత్వము కొంత సమయం తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటుంది. గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే తిరిగి వివిధ పార్టీల శ్రేణులు ఎన్నికల మూడ్‌లోకి వెళ్ళనున్నారు.

# రైతును చిత్తు చేస్తున్న నకిలీలు..

మొదటి పేజీ తరువాయి

త్వరగా పైరు వేద్దామని సాగు ఆశలో ఉండే రైతును సీజన్ ప్రారంభంలోనే నకిలీ విత్తనాలను అ క్రమార్కులు ముంచెత్తి నష్టాల్లో ముంచెత్తుతున్నారు. బాధిత రైతులు తమకు న్యాయం కోసం అధికారులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా వారికి న్యాయం దక్కడం లేదు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ధనార్జనే ధ్యేయంగా వ్యాపారాలు సాగిస్తున్న కొందరి లాభాపేక్షకు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కల్తీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నా వీటి నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు పరిమిత చర్యలతో సరిపెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అందుకే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఇందుకు నిదర్శనం గతంలో 2020 సంవత్సరంలో మండలంలోని ఒక దుకాణంలో పర్మిషన్ లేకుండా నకిలీ విత్తనాలు విక్రయించడం,ఒకటైతే, మరొకటి ఒక ప్రముఖ కంపెనీ వారి వద్ద కొనుగోలు చేసిన మిరప విత్తనాలు రైతులు నాటినప్పటికీ కోత సమయానికి కాయలు కాయక రైతులు నష్టపోవడం వంటివి జరిగాయి. సుమారు 1500 నుండి 2 వేల ఎకరాలలో మిరప సాగు చేసి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇస్తా అని చెప్పి ఆ కంపెనీ యజమాని చేతులెత్తేయడం వంటివి జరిగి రైతులు నష్టపోయారు. ఇలాంటి ఘటనల వల్లన రైతులు ఏ విధంగా నష్టపోతున్నారో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయశాఖ అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేస్తుండటంతో అక్రమార్కులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ప్రభుత్వం అందుబాటులో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేస్తామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి రైతులకు అవగాహన కల్పించకుండా రైతులు నష్టపోవడానికి అధికారులు కారణం అవుతున్నారు. చివరకు అక్రమార్కుల ధనార్జనకు రైతులు బలవుతున్నారు. గత సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాల ధాటికి చిత్తయ్యారు.

**సాగుకు సిద్ధం అవుతున్న రైతులు... అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం...**

ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు పడటంతో రైతులు వ్యవసాయ భూములను సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో విత్తన, ఎరువుల దుకాణాలలో తనిఖీలు క్షేత్రస్థాయిలో జరగడం లేదు. గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికల ద్వారా రైతులను సమావేశపరిచి మట్టి నమూనాలను సేకరించి, ఫలానా భూమిలో ఫలానా పంటలు వేయాలని రైతులకు సూచనలు చేస్తూ అవగాహన కల్పించే ప్రయత్నంచేసేవారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితులు గ్రామాల్లో కనిపించడం లేదు. మరి ముఖ్యంగా మండలానికి ఇంఛార్జ్ వ్యవసాయాధికారి ఉండటంతో విత్తనాల దుకాణాలపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కరువయిందనే చెప్పుకోవాలి. మండలంలో మొత్తం సాగు చేసే భూమి 25 వేల ఎకరాలకు పైగానే ఉంది. ఇందులో ఎక్కువగాప్రత్తి, మిరప పంటలను సాగు చేస్తారు. తదితర పంటలను కొంత సాగు చేస్తారు. పూర్తిగా పంటలపై ఆధారపడి జీవనం చేస్తున్న మండలానికి శాశ్వత వ్యవసాయఅధికారి లేకపోవడం కొంతమేర నష్టమే అని చెప్పుకోవాలి. ఉన్నతాధికారులు స్పందించి వీలైనంత త్వరగా మండలానికి వ్యవసాయాధికారిని నియమించాలని గతంలోను, ప్రస్తుతం రైతులు కోరుకుంటున్నారు. ఉన్నతాధికారులు చెపుతున్న విధంగా నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయకుండా అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో

# అధికారుల నిర్లక్ష్యంతో పడకేసిన పారిశుధ్యం



**ఆరునెలల తరబడి దోమల మందులేకపాయే.... కాలువలు తీయకపాయే దుర్వాసనతో గ్రామీణుల అనారోగ్య సమస్య పొద్దుగూకితే దోమల మోత అంటున్న ప్రజలు**



తుంగతుర్తి, మే 28 ప్రభాతవార్త: ప్రభుత్వాలు మారుతున్న.. అధికారులు వస్తూ పోతున్న తుంగతుర్తి మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మారడంతో ఒక ప్రక్క అధికారులు నిర్లక్ష్యం మరొక ప్రక్క నిధుల కొరతతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నడుస్తూ అభివృద్ధి సాధించవలసి ఉండగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో శాఖకు నిధులు మంజూరు చేయకపోవడతో అధికారులు చేసేది ఏమి లేక నిట్టూర్పు చెందుతున్నారు. పట్టణంలో మెయిన్ రోడ్డుతో పాటు సాక్షాత్తు ఎంపీడీవో కార్యాలయం ప్రక్క వీధి నుండి వెంపటి వెళ్లే మార్గములోని కుడివైపు డబ్బాల ప్రాంతంలోని మురికి కాలువ పూర్తిగా నిండి, చెడువాసన వెదజల్లుతూ దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పలు వీధుల్లో మురికి కాలువల పరిస్థితి దయనీయంగా మారింది. రాత్రి వేళలో దోమలతో ఇబ్బందులు గురవుతున్నట్లు పలువురు మహిళలు ముచ్చటిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కనీసం రెండు పర్యాయాలు దోమల పిచికారి చేయవలసి ఉండగా అది కూడా ఆరు నెలలుగా మారింది అనడంలో సందేహం లేదు. గ్రామపంచాయతీకి ప్రస్తుతం సంత వేలం డబ్బులు వస్తున్నప్పటికి, అభివృద్ధి మాత్రం శూన్యంగా మారిందని పలువురు రాజకీయ నాయకులు విమర్శిస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని రాజకీయన నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు









మొదటి పేజీ తరువాయి

ఏసీబీ సోదాల వల్ల దరఖాస్తుదారులను పోలీసులు నిలిపివేశారు. తనఖీ సమయంలో లైసెన్సులు ఆర్సిలు తదితర పనుల కోసం వచ్చిన వారిని వివరాలు అడిగి తెలుసుకునారు. ఇదే సందర్భంలో అనుమతులు లేకుండా డిటిసి కార్యాలయంలో కార్యాలయం అధికారుల అనుమతితో వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన ఆరుగురు ఏజెంట్లను పట్టుకొని ఐదు గంటలు విచారించి వారు ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలుసుకున్నారు. వారి వద్ద నుండి రికార్డులను, కొంత నగదును రూ. 12,500 స్వాధీనం చేసుకొని మరింత లోతుగా విచారిస్తున్నారు. కార్యాలయంలోని వివిధ విభాగాలలో తనిఖీలు జరుగుతున్నాయని ఎసిబి డిఎస్పీ జగదీష్ చందర్ తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి ఆర్టీవో కార్యాలయం పై ఎన్నో రకాలుగా ఫిర్యాదులు వస్తున్నాయని వాటి దృశ్య దాడులు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే ఇవ్వకుండా 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. విచారణ అనంతరం డిటిసి కార్యాలయంలో దోషులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో డిఎస్పిఎస్పిబి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో సిఐలు రామారావు వెంకటేశ్వరరావు 12 మంది ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# 108 లో ప్రసవం.... తల్లి,బిడ్డ క్షేమం...



గరిడేపల్లి, మే 28 ప్రభాతవార్త : అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో ఒక మహిళ ఆసుపత్రికి తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట శివారులో మంగళ వారం చోటుచేసు కుంది. అప్పన్నపేట గ్రామానికి చెందిన బత్తిని శబరికి నెలలు నిండటంతో అనుకోకుండ పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో వెంటనే 108కి కాల్ చేయడంతో వాహనం వచ్చింది. 108 వాహనంలో శబరిని తీసుకుని ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ఉన్న వైద్య సిబ్బంది ఈఎంటి నాగరాజు, పైలట్ రషీద్‌లు చాకచక్యంగా తోడుగా వచ్చిన శబరి అత్త సైదమ్మ సహకారం అందించడంతో గరిడేపల్లి శివారులోనే శబరి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బత్తిని శబరికి మొదటి కాన్పులో అమ్మాయి పుట్టింది. ఇప్పుడు రెండవ కాన్పులో మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డను నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువైన సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బందిని శబరి భర్త రామకృష్ణతో పాటు వైద్య బృందం, శబరి కుటుంబ సభ్యులు అభినందించారు.

# పిల్లల బరువులు, ఎత్తులను తీయించాలి



**హాలియా, ప్రభాతవార్త, మే 28:**
అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు పిల్లల బరువులను, ఎత్తలను తీయించాలని శిశు సంక్షేమాధికారని సక్కుబాయి అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలోని అలీనగర్, నాయుడుపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా టీచర్స్ తీసిన బరువులు, ఎత్తులను టాలీ చేసి, ఎన్‌హెచ్‌ఎమ్‌ఎస్ 5 అంచనా ప్రకారం ఎంత మంది పిల్లలు ఉన్నారు, టీచర్స్ చేసిన ప్యామిలీ సర్వే గ్రోత్‌లో బరువులు, ఎత్తులు డేటాకి టాలీ చేశారు. సూపర్‌వైజర్లందరూ ఒక సెక్టార్‌లో పది రోజులలో ఉన్న డేటాని చెక్ చేసి దాని ప్రకారం జెన్యూన్ డేటాని ఎడిట్ అప్షన్‌లోకి వెళ్లి కరెక్ట్ డేటాను ఎంటర్ చేయాలని సలహాలను తెలియజేశారు. కార్యక్రమంలో సీడీపీవో గంధం పద్మావతి, ఏసీడీపీవో సువర్ణ, డీసీ సూపర్‌వైజర్ రమాదేవి, కమలాబాయి, సరిత, రాజరాజేశ్వరీ, సైదాబేగం, నాగమణి, విజయలక్ష్మి, యాదమ్మ, గౌసియా, వెంకాయమ్మ, బీసీ పవన్, ఎస్‌ఏ జావిద్‌ఖాన్, జెఆర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మాజి సర్పంచ్ కర్ణ సాగర్‌రెడ్డి మృతి

**మోతె,28మే,ప్రభాతవార్త:**



అనారోగ్యంతో మాజి సర్పంచ్ మృతి చెందిన సంఘటన మండల పరిది లోని బుర్కచెర్ల గ్రామంలో మంగళవారం జరిగింది. మాజి సర్పంచ్ దాచపల్లి కర్ణ సాగర్‌రెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయన మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. సాగర్‌రెడ్డికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన మృతదేహాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజి సర్పంచ్ గగులోతు శంకర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొండా వెంకన్న, మండల నాయకులు మిక్కిలినేని సతీష్,యాదగిరిరెడ్డి, మారయ్య, నరసింహ్మారెడ్డిలతో పాటు పలువురు సందర్శించి ,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఆయన తెలుగు ప్రజలకు, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి తెలుగు ప్రజలకు సేవలందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. 1982లో టిడిపి జెండాను చౌటుప్పల్‌కు తీసుకువచ్చిన సామిడి రాఘవరెడ్డి, బడుగు శ్రీరాములు, మసనం ఉమామహేశ్వరం, గంగాపురం దశరథలను నందమూరి తారక రామారావు స్మారక పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, మారగోని అశోక్, నల్ల పర్వతాలు యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, పాధం రఘుపతి, యాట వెంకటేవం, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్య, ముత్యాల పాపిరెడ్డి, గోవిందచారి, తడక కోటేశ్వర్, తూర్పునూరి శ్రీను, తిగుళ్ల ఐలయ్య, గుర్రం కృష్ణయ్య, జంగారెడ్డి, దూడల జంగయ్య, గుర్రం నర్సింహా, బోదుల గణేష్, చిలువేరు రాజు, కృష్ణ తేజ తదితరులున్నారు. అదే విధంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను మంగళవారం దండుమల్కాపురంలో మాజీ 6వ వార్డు సభ్యులు దేప శ్యామ్‌సుందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు. ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వేడుకల్లో నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు తదితరులున్నారు.

## బైకుని ఢీకొన్న లారీ,వ్యక్తి మృతి

**ఆత్మకూర్(ఎస్),28మే,ప్రభాతవార్త:**



బైక్‌పై మండల పరిధిలోని శెట్టి గూడెం వెళుతుండగా,ఎదురుగా వస్తున్న లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో వ్యక్తి మరణించిన సంఘటన మంగళవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం రాంపురం తండాకు చెందిన ధరంపోతు సైదులు కూలి పనుల నిమిత్తం శెట్టిగూడెం గ్రామానికి బైక్‌పై వెళుతుండగా, మార్గ మధ్యలో లారీ ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడం బైక్ నడుపుతున్న సైదులు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా ,చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి కుమారుడు విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్‌ఐ సైదులు తెలిపారు.

## ఘనంగా వీర సావర్కర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త**




వీర సావర్కర్ త్యాగం, సాహసం, దృఢ సంకల్పం నేటి యువతరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బివిపి కొమురంబీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు వీర సావర్కర్ 141వ జయంతి వేడుకలను మంగళవారం బివిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో యువతను భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. నాటి బ్రిటీష్ ప్రభుత్వం ఇచ్చిన కళ్లజోడును సైతం నిషేదించిన గొప్ప నాయకుడని తెలిపారు. దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించడానికి సహపంక్తి భోజనాలను చేపట్టిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమ సమాజ స్థాపన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి బ్రాంచ్ అధ్యక్షులు చీకూరి వెంకటేశం, కార్యదర్శి నెదునూరి గణేష్, చిలువేరు సత్యనారాయణ, రాచమల్ల వెంకన్న తదితరులున్నారు.

## అవమానభారంతో ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మృతి

**పెన్‌పహాడ్,28మే,ప్రభాతవార్త:**





భూవివాదంలో గ్రామానికి చెందిన వ్యక్తి దూషించాడని అవమానభారంతో సూసైడ్ నోట్ రాసి జేబులో పెట్టుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మాచారం ఆవాస గ్రామమైన అనిరెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతరెడ్డి శేఖర్‌రెడ్డి(40) ఈ నెల 23న తన సొంత భూమిని కొలిచేందుకు సర్వేయర్‌ను పిలిపించి భూమి కొలిపిస్తుండగా ,మాచారం ఎస్సి కాలనీకి చెందిన ఇటుక శ్రీను పెద్దమనిషిగా వ్యవహరిస్తూ భూమిని కొలవడానికి వచ్చిన సర్వేయర్‌ను అడ్డుకొని మృతుడు శేఖర్‌రెడ్డి తండ్రి జగదీష్‌రెడ్డిని అసభ్యపదజాలంతో దూషించగా, అవమానికి గురై తిరిగి మంగళవారం భూమిని కొలవడానికి తల్లిదండ్రులు వెళ్లగా, శేఖర్‌రెడ్డి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉదయం 11 గంటలకు ఇంటిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెళ్లి చూసేసరికి మృతి చెంది ఉన్నాడు. మృతుని తండ్రి జగదీష్‌రఎడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడు తన మృతికి శ్రీను కారణమని రాసి జేబులో పెట్టుకుని మృతి చెందగా, సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త**



టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. టిడిపి మండల కన్వీనర్ అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నీళ్ల జంగయ్య, కాటెపల్లి వెంకటేశంగౌడ్, నర్రి నర్సింహా, బొల్లెపల్లి భగవంతు, బొడ్డుపల్లి అంజయ్య, వావిళ్ల సత్తయ్య, ముత్యాల భిక్షపతి, గోళి జోషిబాబు, అప్పిడి మల్లారెడ్డి తదితరులున్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

### లేబుల్ సరిగ్గా లేని విత్తనాల విక్రయాలను నిలుపుదల చేసిన స్క్వాడ్ బృందం



**సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త** నకిలీ విత్తనాలు, విత్తనాల ప్యాకెట్లపై లేబుల్ సరిగ్గా లేని వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆలేరు ఎడిఎ స్క్వాడ్ బృందం అధికారి వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. మంగళవారం నారాయణపురం మండలంలో పలు విత్తనాలు, ఎరువుల విక్రయ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్య అగ్రిటెక్, తిరుమల, ధాన్యలక్ష్మి కంపెనీలకు చెందిన వరి విత్తనాల బ్యాగులపై నాణ్యత పరిశీలన తేదీ, ప్యాకింగ్ చేసిన తేదీలు సరిగ్గా లేకపోవడంతో అమ్మకాలను నిలుపుదల చేయాలన్నారు. డీలర్లు విత్తనాలను తీసుకు వచ్చేటప్పుడే లేబుల్స్‌ను పూర్తిగా చూసి రైతులకు అమ్మకాలు చేయాలని సూచించారు. బిల్లులు లేకుండా విత్తనాలను కొనుగోలు చేయవద్దని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రంలో మోత్కురు, నారాయణపురం మండలాల ఎంఎఓలు స్వప్న, ముత్యాల నాగరాజు తదితరులున్నారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఎన్టీఆర్

**నడిగూడెం,మే 28 ప్రభాతవార్త**

మాజి ముఖ్యమంత్రి తెలుగదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101 జయంతిని మండల కేంద్రమైన నడిగూడెం, కాగిత రామచంద్రాపురం గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. నినాదాలు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన కృషి ఎనలేనిదని మండల టిడిపి అధ్యక్షులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి గుండు నాగేశ్వరరావు,



నాయకులు వల్లపు నాగేశ్వరరావు, జహీర్, వీరన్న, పిచ్చయ్య,రఫీ, నర్సయ్య, వీరబాబు, సాయి, అంతిరెడ్డి, వెంకట్రామరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునగాలలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**మునగాల ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జన్మదిన వేడుకలు మునగాల మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల గోపాలరావు సారథ్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ నాయకులు జంగిలి గోపి, గాడిపర్తి మోహన్ రావు, దేవినేని రాఘవేంద్రరావు, చలసాని మాధవరావు, మామిడి గురునాథం వేట, అశోక్, షేక్ సైదా, కాజెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

**-డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో**

మండలంలోన నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి కేకన కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లి గోపి, భారీ లక్ష్మయ్య, పుల్లూరి ఆదినారాయణ, కన్నెబోయిన విజయ్, వీరబోయిన శ్రీను, కేశబోయిన వెంకన్న, రేవూరి బాబు, అయినాల వాసు, అల్లి చిన్న వెంకయ్య, షేక్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్,ప్రభాతవార్త:**

పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలంయలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు వల్లభనేని కోటేశ్వరరావు, సీతమ్మ, కొల్లు వీరయ్య, పద్మావతి, తెల్లాకుల కార్తీక్, బోనాల సైదరావు, చిత్తలూరి రాజారావు, రాజకుమారి, యధా, రంగారావు, పార్వతి, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నడిగూడెం, మే 28 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఎస్ఐ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు, ప్రతిభను చాటేందుకు పోటీలలో పాల్గొనాలని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామ,మండల స్థాయిలో ఇటు వంటి పోటీలను నిర్వహిస్తే క్రీడాకారులలో ఉన్న దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చున్నారు. అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన అభి నందించారు. క్రీడలు ఐకమత్యాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తా యన్నారు. కార్య క్రమంలో నాయకులు వెంపటి రామారావు, పసుపులేటి జనార్ధన్, పిఇటి నాగేశ్వరరావు, యూత్ సభ్యులు సతీష్, వంశీ పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టిఆర్ జయంతి వేడుకలు

**చిలుకూరు, మే 28 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ శ్రీ నందమూరి తారాక రామారావు జయంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంతో పాటు వివిద గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలుగు జాతి గుండె చప్పుడు ఎన్టిఆర్ అని తెలుగు జాతి ఉన్నంత వరకు తర తరాలగా గుర్తుండి పోయే మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం అని ఆయన ఆశయ సాధన కోసం కృషి చెయ్యా లన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లు నర్సయ్య, సాతులూరి గుర్వయ్య, కొండా సోమయ్య,అమరారపు శ్రీమ్మనారాయణ, టైలర్ మస్తాన్, కొల్లు సత్యనారాయణ, కొల్లు బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# అందుబాటులో జీలుగు విత్తనాలు

**చిలుకూరు, మే 28 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి శ్రీదర్ మంగళవారం తెలిపారు. మండలానికి 180 జీలుగు విత్తనాల బస్తాలు సబ్సిడి పై రైతులకుఅందజేయడానికి సిద్దంగా ఉన్నాయన్నారు. విత్తన నమునాలు సేకరించి విత్తనాలు పరిక్ష కోసం మిర్యాలగూడ విత్తనాల పరిక్షా కేంద్రాగానే రైతులకు అందించడం జరుగుతుదని తెలిపారు. జీలుగు 30 కేజీల బ్యాగు సబ్సిడి పోను 1116 రూపాయలు చెల్లిచాల్సి ఉంటుందన్నారు.

# కాల్వ నిర్మాణంలో జాప్యంతో ఇక్కట్లు

**నడిగూడెం, మే28 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో రహదారిపై మురుగు కాల్వ నిర్మాణానికి తవ్వారు. పనులు ప్రారంభించేందుకు తవ్వి పదిరోజులుగా నిర్మాణపు పనులు చేపట్టక పోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. నిత్యం ఎంతోమంది సదరు రహదారి గుండా వెళ్లి వస్తుంటారు. రోడ్డుకు అడ్డుగా కాల్వ తవ్వటంతో పదిరోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. మురుగు నీరు నిల్వ ఉంటుందనే ఉద్దేశంతో కాల్వ నిర్మాణానికి పనులు ప్రారంభించి వదిలివేయటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. వెంటనే అధికారులు స్పందించి కాల్వ నిర్మాణం పనులను పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఋతు చక్రంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**-డాక్టర్ లక్ష్మీ ప్రసన్న**



**అనంతగిరి ప్రభాతవార్త:** రుతుస్రావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో ఉన్న మహిళలకు అవ గాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లా డుతూ.. రుతుస్రావంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. కౌమార బాలికలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, డాక్టర్ శ్రావణి, రత్నమేరి శైలజ, మహేష్, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మంజుల, మహేశ్వరి, రమాదేవి, రమ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడుకగా హనుమాన్ అభిషేక పూజ

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**

మండలంలోని నుస్తులాపూర్ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఇంట్లో సోమవారం హనుమాన్ అభిషేక పూజ వేడుకగా నిర్వహించారు.కరీంనగర్‌లో అల్కాపూరి కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ది వెలిశాల రాజేందర్ రావు ముఖ్యఅతిధిగా హజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.సుమారు 400వందల మంది హనుమాన్ ధీక్ష స్వాములు పూజలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.

# ఎన్టీఆర్ ఆశయాలు సాధించాలి - త్రిపురం అంజన్‌రెడ్డి

గరిడేపల్లి, మే 28 ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను సాధించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 101 జయంతిని గరిడేపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతు ఎన్టీఆర్ పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేదవారికి కూడు,గూడు,గుడ్డ అందించడమే లక్ష్యంగా రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి వారి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని తెలిపారు. ఎన్టీఆర్ సినీరంగంలోనే కాకుండ రాజకీయరంగంలో కూడా చరిత్ర సృష్టించారని తెలిపారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాల్లో ప్రజలకు అందించిన ఘనత సాధించారని, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్రంలో బీసీలను అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడని వర్ణించారు.



అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి, మండల అధికార ప్రతినిధి మర్రి రాములుముదిరాజ్, యనమదల రామచందర్‌రావు, పాతకోటి శ్రీనివాసరెడ్డి, మాచర్ల రవి, నకరికంటి సైదులు, తొడేటి వెంకటేశ్వర్లు, పెండెం వెంకట్రాములు, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదొంగలను అరెస్టు చేసిన కట్టంగూర్ పోలీసులు

**4 మోటారు సైకిళ్లు, 1 యాక్టీవా స్వాధీనం**

**చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ శ్రీను**

**కట్టంగూర్, మే 28,ప్రభాతవార్త** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ద్విచక్ర వాహన దొంగలను కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ నన్నెపంగ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా పట్టుకుని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ నన్నెపంగ శ్రీను వెల్లడించిన వివరాల ప్రకారం పోలీసులు మండలకేంద్రంలోని కురుమర్తి ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా జిల్లాలోని మిర్యాలగూడ మండలంలోని బొద్దాయి అన్నారంకకు చెందిన చెన్నబోయిన రవి, కొణతం మహేష్‌లు అనుమానస్పదంగా వాహనాలపై కన్పించారు. దీంతో పోలీసులు వారిని విచారించగా వారు మిర్యాలగూడరూరల్, తిప్పర్తి, నకిరేకల్, కనగల్, కట్టంగూర్ తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో వాహనాలను చోరీ చేసినట్లు తెలిపారు. కాగా వీరు చోరీ చేసిన వాహనాలను హైద్రాబాద్‌కు తరలించి విక్రయించేందుకు వెళ్తుండగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు బైకులను, ఒక యాక్టివాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీను వివరించారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దేవరకొండ, మే 28, ప్రభాతవార్త:




నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 11 నెలల వేతనాలు రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెల్లించాలని అధ్యక్ష, కార్యదర్శులు నూనె వెంకటస్వామి, పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఎంపిడివోకి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కోశాధికారి జూలూరి వెంకటరాములు, మండల కార్యదర్శి అలమోని మల్లయ్య, జిపి కార్మిక సంఘం మండల కార్యదర్శి జిల్లా వీరయ్య, అధ్యక్షులు పంద్ల అంజమ్మ, బొజ్జ జవహర్, పర్వతాలు, భారతి, దేవరాజు, కృష్ణయ్య, వినోద్, వెంకటమ్మ, సందీప్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కట్టంగూర్, మే 28,ప్రభాతవార్త

మండలకేంద్రంలో చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన 2003-04 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలు, మెమోంటోలు,పూలమాలతో సన్మానించారు. ఈసంద ర్భంగా పలువురు తమ గతస్మృతులను నెమరువేసుకున్నారు. ఈకార్య క్రమంలో అప్పటి చైతన్య విద్యాసంస్థల వ్యవహర్త పోడిచేటి రాములు రమణ దంపతులు, గోపాల్, నామాల లింగయ్య, కొంక ప్రవీణ్, శ్రీపాద గోపీ, సైదులు, బిక్షం, రత్నం శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, కట్టంగూర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాపుగంటి నరేష్, మేడి విద్యాసాగర్, పొడిచేటి కృష్ణగౌడ్, పంతంగి బాలకృష్ణ, ఐతగోని నగేష్‌గౌడ్,యర్కల కార్తీక్, పెద్ది రమేష్, దండెంపల్లి జగదీష్, జిడిపెల్లి సురేందర్‌రెడ్డి,శాలిని, పద్మ, లావణ్య,అండాలు,రమాదేవి,దీప్తి,స్వాతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు

రాయికల్, ప్రభాతవార్త:

ఎన్‌టీఆర్ 101వ జయంతి ఉత్సవాలను రాయికల్ మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్‌టీఆర్ 1982లో తెలుగుదేశం స్థాపించి ఆంధ్రప్రదేశ్ నలుమూలల చైతన్య రథంపై తిరిగి అలుపెరుగని పోరాటం చేసి రికార్డు స్థాయిలో 9 నెలల కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఎన్‌టీఆర్ఎ ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని భారతదేశంలోనే తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రజల వద్దకు పరిపాలన చేరువవ్వాలని మండలాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోర గణేష్, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, సురకంటి చిన్నరాజారెడ్డి, అబ్దుల్ సకూర్, అబ్దుల్ హఫీజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారుని పుట్టినరోజున వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన ఎర్ర బిక్షపతి

దేవరకొండ, మే 28, ప్రభాతవార్త:

మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎర్ర బిక్షపతి మల్లీశ్వరి దంపతుల కుమారుడు ఎర్ర అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తమ స్వగృహం కొండ భీమనపల్లిలో కేక్‌కట్‌చేసి అనంతరం దేవరకొండ పట్టణంలో ఉన్న మహాలక్ష్మి వృద్ధా శ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అభిరామ్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వృద్ధులు ఈ సందర్భంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డు అందుకున్న గర్వంతో పట్టించుకోని అభివృద్ధి పనులు

-- ఎక్కడికక్కడే చెట్లతో కురుకుపోయిన డ్రైనేజీలు

-- డ్రైనేజీలు శుభ్రం చేయాలని గ్రామస్థుల డిమాండ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామం గ్రామపంచాయతీ ముందే కూలిపోయిన డ్రైనేజీ, ఆ డ్రైనేజీలలో చెత్తాచెదారం, మట్టితో, పిచ్చి మొక్కలతో కూరుకుపోయి మురుగునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండి దుర్వాసన వస్తున్న అధికారులు చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు వాపోపుతున్నారు. వారు మాట్లాడుతూ... ఈ డ్రైనేజీలతో దోమల బెడద ఇంత ఇబ్బంది ఉంటే రానున్నది వర్షాకాలం ఉన్నందున చిన్నపిల్లలు, వృద్ధులకు విష జ్వరాలు సోకి ఆసుపత్రులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం లేదని కళ్ళముందే కనిపిస్తుందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయని, కానీ కొదురుపాక గ్రామంలో కార్యదర్శి గ్రామపంచాయతీ అధికారంలో చేతిలో ఉన్న పారిశుధ్య పనులు గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అయినా మేము చెప్పినా కూడా గ్రామ సెక్రటరీ పట్టించుకోవడం లేదని, తద్వారా గ్రామంలోని సమస్యలు పరిష్కారం కాకుండా పారిశుధ్య పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డ్రైనేజీ కాల్వలోకి మట్టి కొట్టుకుపోవడం వల్ల ఎక్కడికక్కడే మురికి నీరు నిలిచిపోయి సంవత్సరాలు తరబడి చెత్తాచెదారంతో పిచ్చి చెట్లతో డ్రైనేజీలు మట్టితో కూరుకుపోయాయని, మురికి నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైందని తద్వారా ప్రజలు విషజ్వరాలకు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చెత్తాచెదారంతో కూరుకుపోయిన డ్రైనేజీ లను శుభ్రం చేయించాలని కోరారు.

# అయిటిపాముల సబ్‌స్టేషన్ వద్ద వ్యక్తి ఆత్మహత్య

కట్టంగూర్, మే 28,ప్రభాతవార్త





మండలపరిధిలోని అయిటిపాముల సబ్‌స్టేషన్ వద్ద వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ నన్నెపంగ శ్రీను వెల్లడించిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లాలోని కాసరబాదకు చెందిన నిమ్మనగోటి నరేష్(27) అనే వ్యక్తి మెడికల్‌షాపులో పనిచేస్తూ ఉండేవాడు. అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో తల్లిదండ్రులతో తరచుగా చనిపోతానంటూ చెప్పేవాడని, వారు ఎన్నోమార్లు నరేష్‌కు ధైర్యం చెప్పినట్లు తెలిపారు. కానీ మంగళవారం మృతుడు నరేష్ మండలపరిధిలోని అయిటిపాముల సబ్‌స్టేషన్ సమీపంలోవున్న 133కెవి వైర్లపైకి దూకడంతో విద్యుత్ సరఫరా అవుతుండటంతో నరేష్ అక్కడికక్కడే కిందపడి మృతిచెందాడు. ఈమేరకు మృతుడి తండ్రి నిమ్మనగోటి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీను వివరించారు.

# రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టాలి

-దేవరకొండ డీఎస్పీ గిరిబాబు

పెద్దఅడిశర్లపల్లి,మే28,ప్రభాతవార్త:



కోదాడ-జడ్చర్ల జాతీయ ప్రధాన రహదారిపై అంగడిపేట ఎక్స్ రోడ్డు సమీపంలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టాలని దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అన్నారు,మంగళవారం నాడు అంగడిపేట స్టేజీ వద్ద ఇటీవల ఆటో-లారీ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు,గతంలో ఈ ప్రదేశంలో ప్రమాదాలు జరగడానికి కారణాలు తెలుసుకున్నారు,తక్షణమే ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ నర్సింహులుకు తగ్గ సలహాలు సూచనలు చేశారు,ఆయన వెంట కొండమల్లేపల్లి సీఐ ధనంజయగౌడ్,ఎస్ఐ నర్సింహులు ఉన్నారు.

# దోస్తీ మీట్ - 2024 ఘనంగా ముగింపు వేడుకలు





-- యువత దేశానికి మార్గ నిర్దేశకులు

-- వేములవాడ డిఎస్‌పి నాగేంద్ర చారి

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, యువత దేశానికి మార్గ నిర్దేశకులు అని వేములవాడ డిఎస్‌పి నాగేంద్ర చారి అన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూకలమర్రి హైస్కూల్ ఈనెల 23వ తేదిన ప్రారంభం అయిన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రారంభించగా సోమవారం రాత్రి ముగిస్తున్నట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ ప్రథమ స్థానం చెక్కపల్లి, ద్వితీయ స్థానం నూకలమర్రి, వాలీబాల్ ప్రథమ స్థానం నూకలమర్రి, ద్వితీయ స్థానం మర్రిపల్లి గ్రామాలు గెలుపొందగా ఈ జట్లకు వేములవాడ డిఎస్‌పి నాగేంద్ర చారి చేతుల మీదుగా ట్రోఫీలు ప్రధానం చేశారు. ఈ జట్లు త్వరలో జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయి. అనంతరం డిఎస్‌పి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాదక ద్రవ్యాల వలన కలుగు అనార్ధలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీమీట్ - 2024 లో భాగంగా జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించా లని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీక రించాలని, అదే స్ఫూర్తిని నిజజీవితంలో అలవర్చుకుంటూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యంగా ధృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్ళడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, కానిస్టేబుల్ రాజశేఖర్, శంకర్, విజయ్ సారధి, గ్రామ ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అనుమతిలేని పాఠశాలలను ప్రారంభిస్తే కఠిన చర్యలు తప్పవు

- మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా నూతనంగా ఎవరైనా పాఠశాలలను ప్రారంభిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి ఉత్తర్వు లేకుండా ఎలాంటి ప్రచారాన్ని కూడా నిర్వహించరాదని అన్నారు. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బ్రోచర్స్ లాంటి ప్రచార సామాగ్రిని ఉపయోగించి అన్‌లైన్‌లోగాని ఆఫ్‌లైన్‌లో గాని ప్రచారం నిర్వహించ రాదని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే వివిధ రకాల తోకపేర్లతో తల్లిదండ్రులను విద్యార్థులను ప్రలోభ పెట్టి అడ్మిషన్లు చేయరాదని అన్నారు. ఎవరైనా ఎక్కడే ప్రభుత్వ నిబంధనకు విరుద్దంగాపాఠశాలను ప్రారంభించిన, ప్రచారం చేసిన చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు.

## విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

**చొప్పదండి ప్రభాతవార్త:**



రైతులు విత్తనాలను కొనుగోలు చేసేవిధానంపై రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధి కారి వంశీకృష్ణ, విస్తరణ అధికారి రైతులకు అవగాహన పరిచారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట, ఆర్నకొండ, కాట్నపల్లి, చాకుంట, చిట్యాలపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు లూజుగా ఉన్న సంచులతో విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. విత్తనాలు కొన్న తర్వాత ప్రతి రైతు తప్పకుండా రశీదునుతీసుకోవాలని అన్నారు. విత్తనాల ప్యాకెటు బిల్లును పంటకాలం పూర్తి అయ్యే వరకు రైతులు భద్రపర్చుకోవాలని సూచించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు.

## బత్తుల భూమయ్య సేవలు సమాజానికి ఆదర్శ ప్రాయం

- ఫాదర్ బెల్లంకొండ ప్రవీణ్‌కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణానికి చెందిన ఎండపల్లి వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల విద్యాధికారి బత్తుల భూమయ్య ఉద్యోగ నిర్వహణలో మృతి చెందడం బాధకరమని ఆయన అందించిన సేవలు సమాజానికి ఆదర్శ ప్రాయంగా నిలుస్తాయని అమేరికాలో ఉన్న ఫాదర్‌బెల్లంకొండ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన మృతిపై అలస్యంగా సమాచారం అందుకున్న ఆయన కుటుంబ సభ్యులతో మిత్రులతో మాట్లాడుతూ ఆయన సేవలను స్మరించుకున్నారు. తాను చొప్పదండి పట్టణంలోని సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాలలో ఫాదర్‌గా సేవలను అందించిన సమయంలో ఆయనతో చాలా సన్నిహిత సంబంధం ఉండేదని అన్నారు. ఆయన సమాజంలో సామాజిక వ్యక్తిగా కాకుండా ఒక శక్తిగా మెదిలారని అన్నారు. ఆయన లేని లోటు తీరలేనిదని సంతాపాన్ని ప్రకటించి దిగ్భ్రాంతిని తెలిపారు. ఆయన అందించిన సేవలు మాత్రం సమాజంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు. కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు.

## వేడుకగా హనుమాన్ అభిషేక పూజ

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**



మండలంలోని నుస్తులాపూర్ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఇంట్లో సోమవారం హనుమాన్ అభిషేక పూజ వేడుకగా నిర్వహించారు.కరీంనగర్‌లో అల్గునూరి కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.సుమారు 400వందల మంది హనుమాన్ దీక్ష స్వాములు పూజలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.

## శ్రీ పౌలస్తేశ్వర దేవాలయ వ్యవసాయ భూములు కౌలుకు వేలం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పొలాస గ్రామంలో గల అతి పురాతనమైన శ్రీ పౌలస్తేశ్వర స్వామి దేవాలయం యొక్క వ్యవసాయ భూములు సర్వే నెంబర్ 341 లోని 7-18 గుంటలు,359,368 సర్వే నెంబర్‌లోని 18-32 గుంటలు ఒక సంవత్సరం పాటు తేది 10/06/2024 నుండి 09/06/2025 వరకు కౌలు ఇప్పుటకు తేది 07/06/2024 రోజున బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ 342 సర్వే నెంబర్ కొరకు ధరవత్తు సొమ్ము 50 వేలు,359,368 సర్వే నెంబర్ కొరకు రూపాయలు 25 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## కొండగట్టు విద్యుత్ ఫీడర్ లో నేడు విద్యుత్ అంతరాయం

**మల్యాల, ప్రభాత వార్త:** కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా కొండగట్టు 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున కొండగట్టు, సర్వాపూర్, బలవంతపూర్ గ్రామాలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల రైతులు వినియోగదారులు సహకరించాలని రామన్నపేట ఏఈ వలవోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.

## ఆదిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

**గణపురం, మే 28, ప్రభాతవార్త** మండలంలోని చెల్పూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నరహరి ఆదిరెడ్డి ఇటీవల మృతి చెందగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవు జయపాల్‌రెడ్డి, తెలంగాణ రెడ్డి బిడ్డ పత్రిక ఉత్తర తెలంగాణ ప్రతినిధి కామిడి సతీష్ రెడ్డి తదితరులు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం ఘనంగా శ్రద్ధాంజలి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి సతీమణి వెంకట నరసమ్మ, కుమారులు మాధవ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి కుమార్తె రమాదేవి తో పాటు రెడ్డి సంగం నాయకులు ఆరే రాకేష్ రెడ్డి, చిట్టి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కామిడి శ్రీధర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, వాసుదేవ రెడ్డి, మహాదేవ్ రెడ్డి, సాంబశివ రెడ్డి, మహేందర్ రెడ్డి, గౌరు రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని భక్తాంజనేయ దేవాలయంలో అర్చకులు జనగామ సత్యనారాయణ సమక్షంలో గురుస్వాములు పొన్నంశ్రీనివాస్, బొడిగె వెంకటేష్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఫల పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. పూజల అనంతరం సీతారాముల ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలతో పట్టణంలోని పురవీధుల గుండా పల్లకి సేవా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో హనుమాన్ స్వామి దీక్ష స్వాములు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వామి దీక్షాపరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతికి ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్



*చిట్యాల రూరల్, మే28, ప్రభాతవార్త:*
తెలుగు జాతికి ఆదర్శప్రాయుడు.... సంక్షేమ పథకాలకు ఆధ్యుడు దివంగత నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) అని తెలుగుదేశం పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకుడు సీమ లింగయ్యలు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు,స్వర్గీయ నందమూరి తారక రామావు 101వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాం పల్లి గ్రామంలో టిడిపి గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అనే నినాదంతో పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అందించిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. కిలో రూ. 2 బియ్యం, జనతా వస్త్రాలు, పక్క గృహాలు, రైతులకు సబ్సీడీ కరెంట్, మండల వ్యవస్థ, మండలానికో జూనియర్ కాలేజీల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే అని అన్నారు. సమాన్యుల్లో రాజకీయ చైతన్యం తీసుకు రావడంతో పాటు పేదల అభ్యున్నతి కృషి చేసిన ఎన్టీఆర్ నాటికి నేటికి వారి హృదయాల్లో చిరస్మరణీయులన్నారు. ఎన్టీఆర్ ఆశ యాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయ కులు, అభిమానులు బొడిగె విజయ్ కుమార్, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, బుస్సు మధుసూదన్, మండలోజు శ్రీనివాస చారి, రాచకొండ వెంకటేశం, మస్కు వెంకటేశం,పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న చెరువును కాపాడాలని వినతి

*రామన్నపేట, మే28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం పెద్ద చెరువును చుట్టుప్రక్కల ఉన్న రైతులు కబ్జా చేసుకుంటున్నారని కబ్జాకు గురవుతున్న చెరువును కాపాడాలని సంబందిత అధికారికి మంగళవారం మత్స్యపారిశ్రామిక సహకారసంఘం మండల అద్యక్షులు కందుల హనుమంతు ఆద్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెరువుకు దగ్గరలో ఉన్న ఒక్కో రైతు సొంతభూమిని బూచిగా చూపిస్తూ ఇప్పటికే 30గుంటల వరకు చెరువు భూమిని కబ్జా చేసినట్లు చెరువులో ఉన్న తుమ్మ చెట్లను తొలగిస్తూ జె.సి.బి, డోజర్ల సహాయంతో 20ఎకరాల చెరువు భూమిని కబ్జా చేసినట్లు ఆరోపించారు. గతంలో సా్ధనిక తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు పట్టించుకోలేదని, ఇప్పటికైనా సంబదిత అధికారులు కబ్జాకు గురైన భూమిని చెరువు శిఖంలో కలిపి హద్దు రాళ్ళను నాటి మత్సకారులకు జీవనాధారమైన పెద్ద చెరువును కాపాడాలని కోరారు. లేని యెడలో అతి త్వరలో తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళనలను చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, డైరెక్టర్ పెదబోయిన మీనమ్మ, సభ్యులు బచ్చా రాములు, యేట గణేష్, బొల్లం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను అందజేయాలని వినతి

*చిట్యాల, మే28, ప్రభాతవార్త:*
పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో మంగళవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు ఏండ్లు తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని సమ్మె కాలంలోని వేతనాలు కూడా ఇప్పటి వరకు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి స్థానిక యంపిడివో యస్‌పి విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో



వెలిమినేడు మాజీ యంపిటిసి మెంబర్ నెలికంటి నర్సింహ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మహంకాల బాలమ్మ, యూని యన్ నాయకులు వలిగొండ లింగయ్య, కాసర్ల యాదయ్య, ముది గొండ లలిత, మహంకాళ సత్తెమ్మ, మేడి లక్ష్మమ్మ, జయమ్మ, మీనమ్మ, మేడి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హాకీ శిక్షణ క్రీడాకారులకు అల్పాహారం అందజేత

**చిట్యాల రూరల్, మే28, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాకీ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మంగళవారం పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆటలు ఆడేందుకు ప్రోత్సహించాలన్నారు. ఇలాంటి శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యుడు లవకుమార్, కోచ్ గంగాపురం రాము, హాకీ జాతీయ క్రీడాకారిణి మర్రి కల్పన, ఎలుగు శేఖర్, ఉయ్యాల నరేష్, కూనూరు మధు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ పరామర్శ

*చిట్యాల, మే28, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని 12వ వార్డు చెందిన గుబ్బ చంద్రయ్య అనారోగ్యంతో మరణించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి మంగళవారం చంద్రయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, రంగ వెంకన్న, జిట్ట చంద్రకాంత్, మేడిశెట్టి ఉమాశంకర్, గంటా శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌కె ఇబ్రహీం, చొల్లేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## యల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త*



మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన మంద యల్లయ్య ఇటీవలి అనారోగ్యంతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం వారికి తన సంతాపాన్ని తెలుపుతూ స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం స్థానిక నాయకులు కార్యకర్తలు యల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## పట్టభద్రులకు, గులాబి సైనికులకు ధన్యవాదాలు

-చిరుమర్తి లింగయ్య

**నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త**



సోమవారం నిర్వహించిన నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తెలంగాణ వాదాన్ని వినిపించడానికి ఒక గొంతుకగా బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి గెలుపు కొరకు ఓటేసిన పట్ట భద్రులందరికీ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప ండే వేసవిలో ఎండ అనకా వాన అనకా ప్రతి గడప గడపకు తిరిగి రాకేష్ రెడ్డి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించిన గులాబి సైనికుందరికీ ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా చివరకు న్యాయమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాకేష్ రెడ్డి గెలుపుకొరకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విజేతలను సన్మానించిన మల్లయ్య భట్టు

*నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త*
2024 లాస్ వెగాస్‌లో నిర్వహించిన ఉత్తర అమెరాకీ ఓపెన్ టోర్నమెంట్‌లో మన ప్రాంతానికి చెందిన డా॥వి.రవి కుమార్ మరియు వారి సతీమణి రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ చైర్మన్ అదేవిధంగా నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా విభాగం అధ్యక్షురాలిగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న నర్రా లక్ష్మీ సామ్రాజ్యం ఇరువురు బంగారు పతకాలు సాధించి మన రాష్ట్రానికి దేశానికి ఎంతో గొప్ప కీర్తిని తెచ్చారు.వారి గెలుపును అభినందిస్తూ నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాక అధ్యక్షులు డా॥టి.జి.లింగం గౌడ్ మరియు రాష్ట్ర విద్యాశాఖ ఎస్‌పిడి(సమగ్ర శిక్ష) డైరెక్టర్ డా॥మల్లయ్య భట్టు విజేతలిరువురికి చేనేత శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మరిన్ని పోటీలలో పాల్గొని దేశానికి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నవీన్, సిగ బన్ని, రాజ్యలక్ష్మి, రాజశేఖర్, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.



## సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశించారు. వచ్చే జూన్ 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, వేసవి దృష్ట్యా విద్యార్థుల కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి కే.నారాయణరెడ్డి తెలియజేస్తూ.. జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు గాను 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లాలో మొత్తం 1,070 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, సిట్టింగ్ స్క్వాడ్స్ నియమించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## అక్రమంగా వినియోగిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌లు

హోటలల్లో, బేకరీల్లో విచ్చలవిడిగా వినియోగం

సంబదిత అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు




రామన్నపేట, మే28 ప్రభాతవార్త : ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సబ్సిడి గ్యాస్ సిలిండర్‌లను మండల కేంద్రంలోని కొందరు హోటళ్ల, బేకరీల యజమానులు అక్రమంగా వినియోగిస్తున్నారు. పట్టణంలో 30కి పైగా హోటళ్లు, బేకరీలతో పాటు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఉండగా వాటిల్లో ఎక్కువ మంది వ్యాపారస్తులు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగించాల్సి ఉండగా సంబందిత అదికారుల నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వారు డొమెస్టిక్ సిలిండర్లను వినయోగిస్తూ తమ వ్యాపారాన్ని మూడుపువ్వులూ ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేవలం 500రూపాయలకే సబ్సిడి సిలిండర్లను అందిస్తుడటంతో పేదలకు అందాల్సిన గ్యాస్ సిలిండర్‌లు హోటళ్ళ, బేకరీల, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా వాటిని వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు అక్రమంగా సిలిండర్ల వినియోగాన్ని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

- మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు లోబడి వేడుకలు

- కలెక్టర్ వెంకట్రావు



ప్రభాతవార్త, సూర్యాపేట: జిల్లాలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ వేడుకలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్, వెంకట్రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జూన్ 2న చేపట్టే తెలంగాణ ఆవిర్భావ వేడుకల నిర్వహణ సందర్భంగా జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అదనపు ఎస్.పిలు నాగేశ్వరరావు, ఎర్ అదనపు కలెక్టరేట్ ఎస్.పి జనార్ధన్ రేడ్డిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్, శాసన మండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆవిర్భావ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడకూడా వేడుకల్లో కోడ్ వైలేషన్ కాకుండా చూడాలని ముఖ్యంగా ఆవిర్భావ వేడుకల్లో ఉద్యమ కారుల త్యాగాలు, స్మరించుకోవడం ఉండాలని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీల నుండి జిల్లా పరిషత్ కార్యాలయాలు అలాగే అన్ని మున్సిపాలిటీలలో వేడుకలు నిబంధనల మేరకు జరుపుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా కలెక్టరేట్ ఆవరణలో వేడుకలు ఉదయం 9 నిర్వహించాలని అలాగే బయట ఉన్న కార్యాలయాల్లో ఉదయం వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో శకటాలు, స్టాల్స్, ఆస్తుల పంపిణీ లాంటివి చేపట్టరాదని అలాగే సాంస్కృతిక కార్యక్రమంలో తకునకవ బృందాలతో చేపట్టారదని సూచించారు. శాసన మండలి ఎనినకలు అధికారులు, సిబ్బంది అందరూ సమర్ధవంతంగా ఎకనకడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు. ఈ సమావేశంలో సి.ఈ.ఓ అప్పారావు, డిఆర్డాఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.ఆఓ అశోక్, డి.పి.ఓ సురేష్ కుమార్, సి.పి.ఓ కిషన్, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిడబ్లూఓ వెంకటరమణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలకు గుట్టలే మాయం

ప్రభుత్వ భూముల్లో పట్టపగలే మట్టిని యధేచ్ఛగా తోడేస్తున్నారు

పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు

అజ్మాపురం.ఘనపురం శివార్లలోని ప్రభుత్వ భూముల్లోని గుట్టలకు గుట్టలే మాయం

అధికారులలో స్పందన కరువు

ప్రభుత్వ ఆధాయానికి లక్షలలో గండి

ప్రభుత్వ భూములను రక్షించేవారే లేరా..?





పెద్దఅడిశర్లపల్లి, మే28, ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా ఉమ్మడి పిఏపల్లి మండలంలోని అజ్మాపురం, ఘనపురం గ్రామాల శివార్లులోని ప్రభుత్వ భూములోని గుట్టలను అధికారుల కళ్ల ముందే పట్టపగలే ప్రభుత్వ భూములలో నుండి అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికి రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో అధికారులపైన మండలంలో పలు విమర్శలు వస్తున్నాయి, మండలంలో జోరుగా మట్టి మాఫియా రోజురోజుకు రెచ్చిపోతోంది. మండలంలోని అజ్మాపురం, ఘనపురం ,రాంపురం, మేడారం, గుడిపల్లి గ్రామశివార్లులో ఉన్న విలువైన గుట్టలు మాఫియా చేతుల్లో కరిగిపోతున్నాయి. గ్రామలలోని ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టి దందా జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టింపు లేనట్టు చోద్యం చూస్తు వ్యహరిస్తున్నారని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మట్టి మాఫియాకు సహకరిస్తున్న మండల అధికారులపైన తగు చర్యలు తీసుకొని అక్రమ మట్టి తవ్వకాలు నిలువరించి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు జిల్లా అధికార యంత్రాని ౽ కోరుతున్నారు. మండలంలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు గుట్టలు, చెరువులు, కుంటలు సైతం వదలకుండా సంవత్సరాల తరబడి అక్రమంగా మట్టి దందా యధేశ్చకంగా కొనసాగుతుంది. అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజల్లుతుంది. అనుమతిలేని ప్రభుత్వ స్థలాల నుంచి, రైతుల పొలాల నుండి అక్రమంగా తవ్విన మట్టిని సమీపంలోని వెంచర్లకు, ఇటుక బట్టిలకు ట్రిప్పర్‌ల సహాయంతో తరలిస్తూ అక్రమార్కులు లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. ట్రిప్పర్ మట్టిని సూమరుగా రూ వేయిల రుపాయలు తీసుకుని వెంచర్లకు, ఇటుకబట్టీల నిర్వాహకులకు రోడ్లుల నిర్మాణాలకు అమ్ముకుంటున్నారు. రాత్రి, పగలు మట్టి మాఫియా కొనసాగడంతో గ్రామ నుంచి వెళ్లే ప్రధాన రహదారి రోడ్డులు పూర్తిగా గుంతల మయంగా మారుతున్నాయి. పిఏపల్లి, గుడిపల్లి మండల కేంద్రంలలోని తహశీల్దార్‌లకు ఎన్నోసార్లు ప్రజలు సమాచారం తెలిపిన పట్టించుకోవడం లేదని ప్రజలు పలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు, ఇట్టి విషయంలో అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంతో అధికారుల అండదండలతో మట్టి మాఫియా కొనసాగుతుందని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మట్టి మాఫియా మండలంలో ఇష్టానూరాజ్యంగా కొనసాగించుకుంటు ప్రభుత్వ ఆదాయన్నికి గండి కొట్టి లక్షల రూపాయలు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు, ఇప్పటికైనా సంబందించిన మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,



### చర్యలు తీసుకుంటాం: తహశీల్ధార్ శ్రీనివాస్‌రావు

అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టినా..ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి భూముల్లో మట్టి తవ్వకాలు చేసినా సంబందించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## అమెరికాలో మృతి చెందిన సౌమ్య కుటుంబ సభ్యులని పరామర్శించిన ప్రభుత్వ విఫ్



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట పట్టణం యాదగిరి పల్లికి చెందిన సౌమ్య ఉన్నత చదువుల కోసం యూఎస్‌ఏ వెళ్లి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గుడ్ల సౌమ్య కుటుంబాన్ని యాదగిరి పల్లిలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. అమెరికా నుండి సౌమ్య పార్థివదేహాన్ని వీలైనంత తొందరగా ఇండియాకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సౌమ్య కుటుంబ సభ్యులను ఓదార్చుతూ.. తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సౌమ్య తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,



బంధువులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

# ఎమ్మార్పి ధరలకే పత్తి విత్తనాలు విక్రయించాలి

...నకిలి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

..రైతులకు పలు సూచనలు సలహాలు

..ఏవో శ్రావణ కుమారి

*చింతపల్లి,28మే,ప్రభాతవార్త:*

ప్రభుత్వం సూచించిన ఎమ్మార్పి ధరలకే పత్తి విత్తనాలు విక్రయించాలని వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి అన్నారు.మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాలు,క్రిమి సంహారక మందుల షాపులను మంగళవారం ఆకస్మికంగా తనిఖి చేశారు. ధరల పట్టిక .స్టాక్, తదితర రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ గత వారంలో వార్త శీర్షికలో వచ్చిన కథనానికి స్పందించి ఇచ్చిన సూచనల మేరకు చింతపల్లి మండలంలోని అన్ని విత్తన షాపుల డీలర్లు తమ షాపుల వద్ద పత్తి విత్తన ప్యాకెట్ ఎమ్మార్పి ధర 864 రూపాయలు తెలియజేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని అన్నారు.రైతులు పంటకాలం పూర్తయ్యే వరకు రశీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మార్పి ధరలల కంటే ఎక్కువకు




విక్రయించినట్లు రుజువయితే సదరు యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని దుకాణదారులను హెచ్చరించారు. వ్యవసాయ అధికారి స్పందించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.




## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఫోటో:1

*చండూరు రూరల్,28మే,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఆ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ మహ్మద్ షరీఫ్, టిడిపి జిల్లా సీనియర్ నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్, బోడ భిక్షమయ్య, పట్టణ అధ్యక్షులు గంట అంజయ్య, సింగిరికొండ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## 30 న స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త*


శ్రీమతే రామానుజాయనమ :
శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత
శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము
నార్కట్‌పల్లి, జిల్లా నల్లగొండ.
స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ర వైశాఖ బ॥ నవమి తేది 30-05-2024
గురువారం రోజున ఉదయం గం॥ 10-30 ని.లకు
శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణోత్సవము
కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందగలరని కోరుచున్నాము.
అనువంశిక అర్చకులు :
శ్రీమాన్ కారంపూడి వెంకటాచార్యులు
శ్రీమాన్ కారంపూడి క్రిష్ణమాచార్యులు
సెల్ : 9490691966, 9052233604.
ఇట్లు
శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము
ఆలయ పాలక మండలి గ్రామసర్వ ప్రజానీకం
బండారు శ్రీనివాసులు చైర్మన్
నార్కట్‌పల్లి.

మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణోత్సవం ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 30న నిర్వహించే కళ్యాణోత్సవంలో భక్తులు ఆర్థికంగా హార్థికంగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి వెంకటాచార్యులు, కారంపూడి కృష్ణమాచార్యులు, ఆలయ చైర్మన్ లు కోరారు.

## ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూత నివ్వాలి

*కోదాడ ప్రభాతవార్త:*



ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతను అందించి ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో అనారోగ్యంతో బాదపడుతున్న ఫోటోగ్రాఫర్‌కు, దొరకుంట గ్రామానికి చెందిన మరొక ఫోటోగ్రాఫర్‌కు ఆ సంఘ కుటుంబఆనికి భరోసా నిధి నుండి ఇరువురి కుటుంబాలకు రూ.10వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్‌లను ప్రభుత్వం గుర్తించి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంఒల జిల్లా అధ్యక్షులు కుంకుంట్ల లాలు, కోదాడ అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణన, గొట్టం రవి, నగేష్, ఉపేందర్, సప్తగిరి, కలర్ ల్యాబ్ వాసు, శ్రీరామ్, పద్మ, అర్ట్ శ్రీను, ఎస్ఎస్ శ్రీను, హరీష్, రమేష్, అహ్మద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంజనేయస్వామి దేవాలయ 14వ వార్షికోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, మే 28:*

అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలోని శ్రీ పబ్బతి అంజనేయస్వామి దేవాలయం 14వ వార్షికోత్స కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యకావాచకం, మండపరాధన, కలశస్థాపన అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. అదే విధంగా 29వ తేదీ బుధవారం స్వామివారికి అభిషేకాలు, మన్యూసూక్త, హోమాలు, మహాఅన్నదాన కార్యక్రమం, 30వ తేదీ గురువారం స్వామివారికి అభిషేకాలు, హోమాలు, పూర్ణాహుతి, మహాఅన్నదా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందుల నారాయణరెడ్డి, బాణావత్ సంగునాయక్, ముడావత్ లక్ష్మణ్‌నాయక్, ముడావత్ మోతీలాల్‌నాయక్, కందుల రాజేందర్‌రెడ్డి, సర్ధార్‌నాయక్, కిరణ్, మంగ్య, జగన్, చంద్రకాంత్, పున్నారావు, రవి, లోక్యనాథ్, అర్చకులు రమేష్‌శర్మ, రామలింగేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి - పోకల

*గరిడేపల్లి, మే 28 ప్రభాతవార్త*



ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి ప్రజల పక్షాన నిలిచి అమరులైన వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో స్వతంత్ర సమరయోధులు, సీనియర్ కమ్యునిస్టు నాయకులు స్వర్గీయ పోకల కడియాల వెంకయ్య వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈప్రాంతంలో కమ్యునిస్టు ఉద్యమం కోసం పార్టీ విస్తరణ కోసం వెంకయ్య ఎనలేని కృ షి చేశారని తెలిపారు. తన చివరి శ్వాస వరకు కమ్యునిస్టు పార్టీలో కొనసాగతు పేదల పక్షాన నిలిచారని కొనియాడారు. తనకున్న ఆస్తిని కూడా కమ్యునిస్టు ఉద్యమం కోసం పేదలకోసం దారపోసిన ధన్యజీవన్నారు. స్వర్గీయ కడియాల వెంకయ్య గానుగబండ సర్పంచుగా పనిచేసి గ్రామాభివృద్ధికోసం కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కట్టా నర్సింహరావు, ఈదా బిక్షం, మెండె సైదులు, ఈదా బుచ్చయ్య, గోధుమల ఈశ్వరాచారి, పోకల ఆంజనేయులు, సాంబయ్య, పంగ గోవిందు, తాళ్ల తిరపయ్య, నందిపాటి కాశయ్య, ఆకుల శ్రీను, ఈదా చిన్న భద్రయ్య, పార్టీ గ్రామ కమిటి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్

...డాక్టర్ కోడిశ్రీనివాసులు



**చండూరు,28మే,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజుల క్రితం నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన చిలుకూరు పరమేశ బాబు అకాల మరణం చెందాడు.విషయం తెలుసుకున్న గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు అందించారు.ఇంటి పెద్ద మరణించడం దురదృష్టకరమని, ఇటువంటి కుటుంబాలను ఆర్థికంగా ఉన్నవారు ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంటేష్ యాదవ్, పున్న భిక్షమయ్య,రావిరాల రాజేంద్రప్రసాద్,ఏలె సుదాకర్,జూలూరు వెంకటేశం,యాదగిరి,తిరందాసు ఉమా శంకర్, చెరుపల్లి సాయి, గంజి నరసింహ, గంజి భిక్షం, జూలూరు మల్లేష్, గుండు సంతోష్, కర్నాటి రామకృష్ణ,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి గుండె చప్పుడు ఎన్టీఆర్

..పుప్పల రమేష్

*చింతపల్లి,28మే,ప్రభాతవార్త:*

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు పుప్పల రమేష్ కొనియాడారు. మాల్ పట్టణ కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పుప్పల రమేష్ ఆధ్వర్యంలో ఆపిల్ హాస్పిటల్ డాక్టర్ విజయ్ సౌజన్యంతో మంగళవారం ఎన్టీఆర్ 101 జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాణ పాత్రల్లో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించారని, రాజకీయాల్లోనూ నవ శకానికి నాంది పలికారని ,దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చారన్నారు. నిరంకుశ రాజకీయాలకు ఎన్టీఆర్ ఎదురొడ్డి నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డగోని పెద్దయ్య, సూరు ముత్యాలు, ఎదుల సాలయ్య, పత్తిగళ్ల వెంటేష్, ఆడెపు జంగయ్య, దోటి మహేష్,తోటి యాదయ్య, ఎదుల బాలయ్య,తోకల సత్తయ్య,మండల గ్రామశాఖల సభ్యులు ,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగు జాతి అత్మగౌవర ప్రతీక ఎన్టీఅర్

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*

తెలుగు జాతి అత్మగౌరవ ప్రతీక ఎన్టీఅర్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ఎదుట ఎన్టీఅర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగువాడి అత్మ గౌరవాన్ని పెంచిన గొప్ప మహోన్నతమైననాయకుడని, అయనను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలపతిరావు, పాతూరి ప్రసాద్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు. ఘనంగా ఎన్టీఅర్ జయంతి..నందమూరి తారక రామారావు 101 జయంతి సందర్భంగా పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్టీఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నసీరోద్దీన్‌బాబా, మన్యానాయక్, చిలకల వెంకన్నయాదవ్, నూకపంగ కాశయ్య, మచ్చా సైదులు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బిసి సంఘం



అధ్వర్యంలో..తెలుగు జాతి అత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిటిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులుగౌడ్ అన్నారు. ఎన్టీఅర్ 101వ జయంతి సందర్భంగామంగళవారం అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు జడ రాములుయాదవ్, సయ్యద్ భాషా, మహమ్మద్ భాషా, మాన్యానాయక్, వడ్డెబోయిన నాగేందర్, ధైద రాజు, ప్రభాకర్, కాశీరాం, మచ్చ సైదులు, ఇండన గణేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఎన్టీఆర్ 101వ జయంతి నిర్వహించిన టీడీపీ శ్రేణులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులూ పాల్గొన్నటువంటి ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో ఉన్నటువంటి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, భువనగిరి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి, తుర్కపల్లి



మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, నాయకులు బండ కృష్ణ, ఎడపల్లి సత్తయ్య, ఒద్దిగల బిక్షపతి, కొంతం సిద్ధార్థ గౌడ్, సుంచు యాదగిరి, మంగపతి దుర్గ, పతి కృష్ణ, కోల వెంకటేష్, బోట్ల జాంగిర్, బొట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శ్రీలక్ష్మినర్సింహాస్వామివారి నిత్య కళ్యాణం

*మఠంపల్లి మే 28 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినర్సింహాస్వామి కళ్యాణం సందర్భంగా సోమవారం పూజా కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు.



ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాలలో పా ల్గొని కళ్యాణోత్సవంలో పాల్గొని తరించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని గరుడ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఏసిఎస్ మాజీ చైర్మన్ సత్తిరెడ్డి మృతి

## -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డికి పితృయోగం-నివాళులర్పించిన డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, ఎమ్మెల్యే బీఎల్ఆర్

*వేములపల్లి ప్రభాతవార్త:*

వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్(80) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్), పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య తదితరులు మాలి సత్తిరెడ్డి పార్థివ దేహంపై మూడు రంగుల జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డితో పాటు మాలి వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి సత్తిరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, మాజీ జెడ్పీటిసి పందిరి శ్రీనివ్, మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, నాగవల్లి మధు, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ భూములు అక్రమిస్తే చర్యలు తప్పవు

## అర్డీఓ శ్రీనివాస్‌రావు

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*



ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలం యా ద్గాం పల్లి(పందిర్లపల్లి) చెరువు అక్రమిత భూములను కలెక్టర్ దాసరి హరిచందన అదేశాల మేరకు మంగళవారం పరిశీలించారు. చెరువు భూమి అక్రమణకు పనిచేస్తున్న జెసిబిని సీజ్ చేశారు. సందర్భంగా అయన మాట్లాడుతూ చెరువు పరిధిలో ఉన్న భూములను సమగ్ర సర్వే నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. అక్రమిత భూములపై నివేదిక సమర్పించాలన్నారు. అయన వెంట సర్వేయర్ బాలాజీ,ఐబి ఎఈ విజయలక్ష్మిలున్నారు.

# చీటింగ్ కేసులో నిందితునికి జైలు శిక్ష, జరిమానా

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

చీటింగ్ కేసులో నేరం రుజువు కావడంతో ఓ వ్యక్తికి 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ రామన్నపేట జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చందన మంగళవారం తీర్పు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కసనగోడు గ్రామానికీ చెందిన శ్రీపతి బిక్షపతి మండలంలోని డిరేపాక గ్రామంఓల గ్రామీణ డాక్ సేవక్ పోస్టు మాస్టర్‌గా విధులు నిర్వహించేవారు. డి.రేపాక గ్రామంలో ఉపాధి హామీ కూలీల డబ్బులు సొంత అవసరాలకు వాడుకున్నాడని అతనిపై అడ్డగూడూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ 26/2018 మేరకు నమోదైంది. 409, 420 ఐపీసీ సెక్షన్ ప్రకారం నింధితునిపై నేర నిరూపణ కావడంతో వారికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చందన తీర్పును వెలువరించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఇన్విగేస్టిగేషన్ అధికారిగా అప్పటి ఎస్సై పి.శివనాగప్రసాద్ వ్యవహరించగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అవినాష్ నిందితునికి శిక్ష పడేలా జడ్జి ముందు ఆధారాలు చూపించారు.

# వ్యవసాయ భావి వద్ద రైతు ఆత్మహత్య

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నాగరాజు(50) తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో కలవర పరుస్తుంది. నాగరాజు భార్య కల్యాణి ఫిర్యాదు ప్రకారం గోపాల్పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నాగరాజు అను నా భర్త ప్రతి రోజు వ్యవసాయం చేస్తున్న క్రమములో అప్పులు ఎలా తీర్చాలని మనసులో అనుకునేవారని మంగళవారం ఉదయం 10 గంటలకు బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నారని, పక్కన ఉన్న భావి అతను తెలుపగా వెళ్లి చూసే సరికి మృతి చెందినట్లు కన్పించారని అన్నారు. గ్రామస్తులు ఈ విషయాన్ని స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించగా స్థానిక ఎస్సై గోదారి రాజ్‌కుమార్ పంచనామా చేసి దర్యాప్తు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం హుజూరాబాద్‌కు తరలించి నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మృతుడు నాగరాజ్‌కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, పెద్ద మొత్తంలో వ్యవసాయం ద్వారా అప్పులు అయిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు నాగరాజ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకున్నారు.

# ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు



ప్రభాతవార్త, సూర్యాపేట:
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు రోడ్డలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం కలశస్థాపనతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, విశ్వక్సేన పూజ, సుందరకాండ సారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, బగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధాకర్ పివిసి అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ దం పతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు ఇన్చార్జి కార్యనిర్వాహణాధికారి వై. శ్రీనివాసరెడ్డి అర్చకులు దరూరి శ్రీ రామానుజాచార్యులు దరూరి శ్రీధరాచారునయలు, దరూరి శ్రీనాధ చార్యులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, భక్తులు పబ్బా రామమూర్తి , జయ ప్రద, కొత్తా రజనీ, శ్రీరంగం రాము, మీలా రవి శంకర్ దేవాలయ క్లర్క్ దేవేంద్ర చారి, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అష్టో త్తర శత ఘటాభిషేకం హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆంజనేయస్వామికి అష్టోత్తర శతఘటాభిషేకం, సుందరహోమం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు తెలిపారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



త్రిపురారం,28మే,ప్రభాతవార్త:
చండూరు గ్రామ పంచాయతీలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి ఎంపిడివో కోడిరెక్క రాజేందర్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు గత 4 నుండి 9 నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకుంటే జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు దేవోజు సురేష్, అల్లాడి శ్రీను, ముత్తమ్మ, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, వామనాచారి, తదితరులు ఉన్నారు.

## ముగిసిన చౌడమ్మ లింగమంతుల జాతర

### నేడు దిష్టి పూజ

పెన్‌పహాడ్,28మే,ప్రభాతవార్త:



మండలంలోని పెన్‌పహాడ్ గ్రామ శివారులో వెలసిన చౌడమ్మ లింగమంతుల స్వామి పోతురాజుల జాతర మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మంగళవారం వివిద గ్రామాలనుండి విచ్చేసిన యాదవ భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. బంధుమిత్రులతో కలిసి ఈ జాతరను యాదవులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. విందులు వినోదాలతో ఆనందోత్సాహాల మద్య జాతర ముగిసింది. కాగా నేడు దిష్టిపూజా కార్యక్రమం నిర్వహించనుననట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మెంతబోయిన లింగరాజు, మున్న జానయ్య, మున్న కోమలయన, బొల్లక సైదులు, బొల్లక బోబ్బయ్య, మున్న లింగయ్య మున్న రమేష్, మెంతబోయిన మల్లేష్, కృష్ణ, శ్రీశైలం, చిన్న కొమ్మలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంతారెడ్డి కుటంబాన్ని పరామర్శించిన గాయం

మిర్యాలగూడ, మే 28 ప్రభాతవార్త
వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి తండ్రి సత్తిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి పార్థివదేహానికిమిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంతారెడ్డికుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అయన వెంట మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, రామిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తంగేళ్ల సత్తిరెడ్డి, బొంగరాల కిరణ్, పొలిశెట్టి అజయ్‌లున్నారు.



## ఎరువుల షాపుల తనిఖీ

ఆత్మకూర్(ఎస్),28మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల షాపులను ఎస్ఐ సైదులు తనిఖీ చేవారు. నకిలీ విత్తనాలను ,ఎరువులను విక్రయిసేత కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ అధికారి దివ్యతో కలిసి రికార్డును పరిశీలించారు. వారి వెంట నాగార్జున, సాహస్ర, తదితరులు ఉన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

### జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్యఘనంగా ఎన్టీఆర్ జయంతి

పెన్‌పహాడ్,28మే,ప్రభాతవార్త:



మాజి ముఖ్య మంత్రి నట సార్వభౌముడు తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేదల పెన్నిధి అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నతుడు ఎన్టీఆర్‌అని ,ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు తమ సేవలను అందించిన మహనీయుడని కొనియాడారు. అంతకుముందు గ్రామానికి చెందిన మాజి వైస్ ఎంపిపి మామిడి వెంకటయ్య ఆధ్వర్యంలో భారీగా బాణా సంచాను కాల్చారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి అంజయ్య, పొదిల నాగార్జున ,పసుపులేటి వెంకన్న, మల్గిరెడ్డి సంజీవరెడ్డి, మామిడి పాండు , జానయనయ, కాం తాచారి, షఫీ, అభి, వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:
గ్రూప్స్, డి.ఎస్.సికి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉపయోగ పడే విలువైన పుస్తకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంధాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో గ్రంధాలయంలో అందిస్తున్న వసతుల పై అడిగి తెలుసుకున్నారు. గ్రూప్స్, డి.ఎస్.సి పరీక్షల సమయం దగ్గరగా ఉన్నందున విజయవకాలు చేరాలంటే ఎక్కువ దృష్టి పెట్టి చదవాలని సూచించారు. గ్రంధాలయంలో గ్రూప్-1 పరీక్షలకు మరియు ఇతర పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు అన్ని పరీక్షలలో విజయం సాధించాలని అందరికి తన అభినందనలు తెలిపారు. అదేవిదంగా గ్రంధయాలంలో బోర్ అవసరం ఉన్నదని సిబ్బంది తెలుపగ బోర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, గ్రంధాలయంలో గ్రూప్స్, డి.ఎస్.సికి ఉపయోగ పడే పుస్తకాలు విద్యార్థిని విద్యార్థుల కోరిన విధంగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. గ్రంధాలయాన్ని ఉదయం 8 నుండి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంధాలయాన్ని శుభ్రంగా విద్యార్థులకు అన్ని వేళలలో అందుబాటులో ఉంటున్న గ్రంధాలయ ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సెక్రటరీ సితారామశాస్త్రి, రంగారావు, శ్యామ్ సుందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల జాతరలో భక్తుల సందడి

ఆత్మకూర్(ఎస్),28మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామంలో శ్రీ లింగమంతుల స్వామి జాతర ఉత్సవాలు మంగళవారం భక్తులతో సందడిగా మారింది. యాదవుల ఆరా ధ్య దైవమైన లిం గ మంతుల స్వామి జాతర ఉ త్సవాలలో మూడవ రోజు మాణ్యిమ్మ వే షధా ర ణ, ఫలహారపు బండ్ల ప్రదర్శన పలువురిని ఆక ట్టు కు న్నాయి. భక్తులు పూజా కా ర్య క్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భారీగా భక్తులు పాల్గొన్నారు. వివిద గ్రామాలనుండి వేలాదిగా భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. జాతర పరిసర ప్రాంతాలలో వెలసిన షాపులవద్ద భారీగా భక్తులు చేరారు. జాతరకు వచ్చే భక్తులకోసం స్థానిక దాతలు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఉత్సవాలలో మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించి భేరి వాయిస్తూ యాదవ భక్తులను ఉత్సాహపరుస్తూ సందడి చేశారు. ఆలయ నిర్వహణ కమిటి బయ్య రాములు, బయ్య అబ్బాయిలు దామోదర్‌రెడ్డిని, వేనారెడ్డిని సత్కరించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు తంగెళ్ల కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, కోన రాజు మారత వెంకటేష్ , సామల సత్తిరెడ్డిలు ఉన్నారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

మోతె,28మే,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరక్కాయల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండల కేంద్రంలో మదనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు మెంబర్ కడకంచి బీరయ్య, హామాలీ సంఘం అధ్యక్షులు మారబోయిన పరుశరాములు, ఎస్సిసెల్ అధ్యక్షులు చీకట్ల వెంకటేష్, అతనితో పాటు మరో 20 మంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితులై ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య సమక్షంలో మంగళవారం యాదగిరిగుట్ట ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోంద్రాజు వెంకటేశ్వరరాజు, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ పరిధి గాజుల లావణ్య వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరు సురేష్, మందనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్, గౌరవాధ్యక్షులు ఊట్కూరి అంజయ్య, మాజీ వార్డు సభ్యులు కడకంచి పద్మరాజు, కాంగ్రెస్



పార్టీ మత్స్యశాఖ మండల ఉపాధ్యక్షులు అన్నం పెద్ద సిద్దులు, పాల సంఘం చైర్మన్ కడకంచి కృష్ణ, పూర్ణ భాస్కర్, ఐల శ్రీనివాసు, పంగ కరుణాకర్, కుర్రి ఉమేష్, కుర్రి నరేందర్, కడకంచి మధు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించి రైతు రుణమాఫీ చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను 75శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందించాలని వచ్చే జూన్‌లోపే రైతు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిధిగా మామిడాల బిక్షపతి మాట్లాడుతూ.. రైతాంగానికి నకిలీ బెడద లేకుండా ప్రైవేట్ ఫర్టిలైజర్లు అమ్మే విత్తనాలు కాకుండా ప్రభుత్వమే సబ్సిడీపై ఎరువులు విత్తనాలు పెస్టిసైడ్స్ రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు




అడవయ్య, ఇక్కిరి సహదేవ్, మామిడాల బాల మల్లేష్, నేరేడు స్వామి, నీల అర్జున్, మారిజోడు సిద్దేశ్వర్ రెడ్డి, కట్టా సమరసింహారెడ్డి, ఇక్కిరిసిద్ధులు తదితరులు పాల్గొన్నారు. తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

# ఆలయ అర్చక స్వాములు రామకృష్ణ శర్మకు ఘన సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మకు మంగళవారం ఘనంగా సత్కారం చేశారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా పాల్గొన్న భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదము అందజేశారు. ఆలయంలో రామకృష్ణ ప్రసాద శర్మ చేస్తున్న ప్రత్యేక పూజలు, విశిష్ట సేవలను గుర్తు చేస్తూ పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

# నమిల ఊర చెరువు నుండి అక్రమంగా మట్టి తొలగింపు

## -విచారణ చేపట్టిన ఐబి, పోలీసు అధికారులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నమిల రెవెన్యూ గ్రామ పరిధిలోని ఐబీ పరిధిలోని ఊర చెరువులో వందలాది ట్రిప్పుల మట్టిని అక్రమంగా తొలగించారు. పోలీసు ఐబి అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటన స్థలం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. సమీప రైతు తన పొలంలోకి మట్టిని తరలించుకునేందుకు చెరువులో మట్టిని తీసినట్లు వారి ప్రాథమిక విచారణలో తేలింది.. ఎలాంటి అనుమతి లేకుండా చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉండేలా మట్టిని ఇష్టం వచ్చినట్లు తొలగించారని, ఈ విషయంపై ఐబీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ అనుమానాలు రేకెత్యాల ప్రవర్తిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఐబీ అధికారులపై మొదటి ముద్దాయిలుగా భావించి కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం తేవాలి

## -కలెక్టర్‌కు వినతిపత్రం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణ తేవాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులో నియంత్రణ చేయాలని, విద్యా హక్కు చట్టాన్ని ప్రకటబందీగా అమలు చేయాలని, పర్మిషన్ లేని ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లె శివ, వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం

రాజాపేట ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్ధి రాకేష్ రెడ్డి గె లుపు ఖాయమని మాజీ సర్పంచ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేటలో ఏ ర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ప్రకారం బీఆర్ఎస్ అభ్యర్ధి గెలవనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా ముగ్గురు అభ్యర్థులలో రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీకి అర్హుడని పట్టభద్రులైన ఓటర్లు రాకేష్ రెడ్డికే పట్టం కట్టనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బోంగోని ఉప్పలయ్య గౌడ్, ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, బూర్గు నర్సిరెడ్డి, రామచంద్రారెడ్డి, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి



వార్త

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

ఆలేరు ప్రభాతవార్త:



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలో హనుమాన్ శోభయాత్ర వేడుకలలో పాల్గొని శోభయాత్రను ప్రారంభోత్సవం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జై శ్రీరామ్ అంటూ నినాదాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఊరిగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, ఎంపీపీ గంధమాల అశోక్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, గ్రామ శాఖ గొటం విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక దామోదర్ వీర సవర్కర్ జయంతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వినాయక దామోదర్ వీర్ సావర్ కార్ 141వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం ఆధ్వర్యంలో వీరసవర్కర్ విగ్రహానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నార్ల నర్సింగ్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్ ఉదయగిరి విజయ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఎదుగని సంతోష్, ఎంజాల మల్లికా, ఎంజాల రాంప్రసాద్, గౌలికర్ కిషన్, జి.నామోజు రాజు, ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు మే 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన న్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణ ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జూన్ 2న అమరుల సంస్మరణ దినోత్సవం

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రామలు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**

*హుజూర్‌నగర్‌టౌన్ మే 28 ప్రభాతవార్త*

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిరా ్భవ దినోత్సవం, అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లులు అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ ప్రధాన భూమిక పోషించిందన్నారు. నాడు తెలంగాణ ప్రాంతంలో సాయుధ పోరాటం నడిచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకులకు, ఉద్యమకారులకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ప్రభుత్వం ఇవ్వాలన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు లౌకికవాద శక్తులకు ఓటువేశారని, మత



తత్వబిజెపికి ఈ ఎన్నికలలో ఓటమి ఖాయమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు సోమగాని కృష్ణ, సుందరి పద్మ, జడ వెంకన్న, జక్కుల శ్రీనివాస్, మామిడి వెంకయ్య, గుండెబోయిన వెంకన్న, చక్రాల స్టాలిన్, యల్లావుల సు రేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకాలు

*హుజూర్‌నగర్‌రూరల్ మే 28 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీవేణుగోపాలస్వామివారి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వీర రాఘవరావు, రవివర్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి టి.వెంకట చలపతి, ముదుంబై లక్ష్మి, అరుణమ్మ, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు,



ముదుంబై మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

*మేళ్లచెరువు మే 28 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, వెంకటరామాపురంలో, ఎర్ర గట్టుతండాలో ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాలలను మంగళవారం ఎంఈవో భూక్య సైదానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధులను సద్వినియోగపరచాలని, పాఠశాల గదులలో విద్యుత్, లెటింగ్, ఫ్యాన్లు ఏర్పాట్లు, మల, మూత్రశాలల నిర్మాణములు, మరమ్మతులు, నీటి సరఫరా పైపులైన్లు, ద్వారములు, తలుపులు, కిటీకీల మరమ్మతులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో రైతులు పలు జాగ్రత్తలు పాటించాలి

*మేళ్లచెరువు మే 28 ప్రభాతవార్త*

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం జరిగిన స్థానిక రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రారంభమవుతున్నందున రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. విత్తనాలు ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, ఖరీదు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని కోరారు. పంట అధిక దిగుబడి పొందాలంటే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మేళ్లచెరువు మే 28 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో గల విద్యుత్ సబ్ స్టేషన్‌లో, కందిబండ విద్యుత్ సబ్ స్టేషన్‌లో, రామాపురంలో ఈనెల 29న బుధవారం ఉదయం 10గం.లనుండి సాయంత్రం 5గం.ల వరకు మరమ్మతులు, పలు రిపేరు పనులు ఉన్నందున విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని మండల విద్యుత్ అధికారి వెంకటేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు.

## ఈనెల 30న శ్రీకోదండ రామాలయంలో మండల పూజ మహోత్సవాలు

*నేరేడుచర్ల మే 28 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీకోదండ రామాలయంలో ఈనెల 30న మండల పూజ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి మంగళవారం తెలిపారు. ఈనెల 30న ఉదయం 6గం.ల నుండి 9.30గం.ల వరకు గోపూజ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, పుణ్యాహవాచనం, 9.30 గం.ల నుండి 11గం.ల వరకు సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం, 11,30ల నుండి 12.30గం. వరకు మూల మంత్ర సహిత సుదర్శనహోమం, మధ్యాహ్నం 1.గం.వరకు నైవేద్యం, ప్రసాద వితరణ, అనంతరం దాతలకు సన్మానం, సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

*నేరేడుచర్ల మే 28 ప్రభాతవార్త*



విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య సెల్ నాయకులు పాల్వాయి రమేష్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మరణం లేని జననం ఎన్టీఆర్‌ది అని, సినీ ప్రపంచంలో, రాజకీయాలల్లో ఆయనకు ఆయనే సాటి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి క్రాంతికుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, పాతూరి శ్రీనివాసరావు, అరబండి కిరణ్, చిట్టిబాబు, యారవ సురేష్, ఎర్రసింగ్, నారాయణ, చెరుకూరి రవి, అల్లు నాగభూషణం, సుంకరి ప్రదీప్తి, అనూష, పాల్వాయి అనిత, నిమ్మగడ్డ పూర్ణ, పుల్లయ్య, సామా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పోరాడిన నాయకుడు ఎన్టీఆర్



*హుజూర్‌నగర్‌టౌన్ మే 28 ప్రభాతవార్త*

దేశంలో తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాడిన నాయకుడు దివంగత ఎన్టీఆర్ అని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, పట్టణ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీలు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతిని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే బర్త్‌డే కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చట్ట సభలకు పోటీ చేసిన వెనుకబడిన వర్గాలకు సీట్లు కేటాయించి రాజ్యాధికారం కల్పించారన్నారు. మండల వ్యవస్థ ఏర్పాటు చేసి అధికారం ప్రజలకు అందుబాటు లో తెచ్చిన ఘనుడన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.


## జూన్ 1న హనుమజ్జయంతి ఉత్సవాలు

*నేరేడుచర్ల మే 28 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శివాలయం, సాయి బాబా మందిరం ఆలయాల ఆవరణలో హనుమాన్ దేవాల యంలో జూన్ 1న హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వ హిసు ్తన్నట్లు ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు మం గళవారం తెలిపారు. హ ను మ జ్జయంతి సందర్భంగా ఉదయం 6.30గం.ల నుండి ఆంజనేయస్వామివారికి అభిషేకం, అలంకరణ, ఆకుపూజ, 9గం.లకు ఖమ్మంకు చెందిన సుందరకాండ శ్రీనివాసరావుచే హనుమాన్ చాలీసా పారాయణం, మధ్యాహ్నం 1గం.లకువెంపటి వెంకన్న- కరుణ దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతంచేయాలలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన పట్టభద్రులకు కృతజ్ఞతలు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో 27న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలు పున్నట్లు డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మనూ ్సర్ అలీ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమె ్మల్సీ ఎన్ని కల్లో వామపక్షాలు బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలలో పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలుపు తూ ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక ్కరికీ పార్టీ గుర్తింపు ఉంటుందని తెలిపారు. పట్టణంలోని 499 బూత్‌లో 801 ఓట్లకు 596 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోగా పోలింగ్ శాతం 74.41గా నమోదైందన్నారు. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని తెలిపారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

*నాగారం, మే 28, (ప్రభాతవార్త) :*

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 29వ వార్షిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలు నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు పచ్చ తోరణం పుట్ట బంగారం తీసుకురావడం తీర్థనైనము గణపతి పూజ పుణ్యాహ వాక్నము అఖండ దీపారాధన అంకురారోపణం ప్రధాన కలశ స్థాపన మండపారాధన అగ్ని ప్రతిష్ట తీర్థ ప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మేడోజు పోతులూరి ఆచారి ప్రధాన కార్యదర్శి మేడోజు రామ బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు బొల్లు వీరయ్య నాయుడు ఆకుల వెంకటయ్య గౌడ్ కోశాధికారి ఆకుల శ్రీనివాస్ గౌడ్ సహాయ కార్యదర్శులు



మేడోజు ఆంజనేయులు చారి బానోజు పోతులూరి ఆచారి ఆర్గనైజర్ మామిడి సత్యనారాయణ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

## -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

*మాడ్గులపల్లి (ప్రభాతవార్త):*

మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లయితే దుకాణదారులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మాడ్గులపల్లి మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో విత్తనాలు విక్రయించేందుకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి విక్రయించిన విత్తనాల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ మొత్తానికి విత్తనాలను విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నకిలీ విత్తనాలు



విక్రయించినట్లయితే దుకాణాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాలు, ఎరువులు విక్రయించే దుకాణదారులు రోజువారి క్రయ విక్రయాల పట్టికలను నిర్వహించి స్టాకు

# ఎన్‌హెచ్‌ఆర్‌సి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్

*కొండమల్లేపల్లి, మే 28 (ప్రభాతవార్త):*

జాతీయ మానవ హక్కుల సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన బండి నరేష్ గౌడ్ కొండమల్లేపల్లి పట్టణంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయిన బండి నరేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌బీ రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ జున్నుద్దయ , జిల్లా కోశాధికారి పెద్దిశెట్టి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మానవ హక్కుల సంఘంలో పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయపరమైన సేవలు అందించడమే తన లక్ష్యమని బండి నరేష్ అన్నారు.

# ప్రజా సేవే నా అభిమతం బుసిరెడ్డి

*పెద్దవూర, మే 28 (ప్రభాతవార్త):*

నేనున్నానంటూ భరోసా కల్పించడం, మనోధైర్యం అండగా ఉంటూ అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియల అనంతరం బోజనాలు బుసిరెడ్డి పాండురంగారెడ్డి పంపించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, రామన్నగూడెం, తుంగతుర్తి గ్రామ పరిధిలో గల మాదిగ కులస్తులు అయినటు వంటి గాల్లపాటి శ్రీనివాస్ స్వర్గస్తులయ్యారు. వంగూరి గంగయ్య యాదవ్, ఉడుత మహేష్ యాదవ్ ద్వారా మాకు తెలియగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ అంత్యక్రియలు అనంతరం మంగళవారం బోజనాలు పంపించడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబాలకు మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.

# మోత్కూర్‌లో బిందు సేద్య నిర్వహణ

*మోత్కూర్ (ప్రభాతవార్త):*

మోత్కూర్ మండలం బుజిలాపురం గ్రామములో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతు ఆగమటి రాంరెడ్డి ఆయిల్ పామ్ తోటలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్ ఐటీడీ వారు బిందు సేద్య నిర్వాహణ, యజమాన్యం, ఫెర్టిగేషన్, క్షేత్ర స్థాయి శిక్షణా కార్యక్రమము అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఉద్యాన శాఖ అధికారిని నసీమా మాట్లాడుతూ.. బిందు సేద్య పద్ధతిలో ఎరువులని ఫెర్టిగేషన్ వెంచర్ ద్వారా ఎవిధంగా వాడాలో వివరించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ తోటల సాగు గురించి, అబ్లేషన్, నీటి యాజమాన్య పద్ధతిలు, అధిక ఉష్ణోగ్రతల నుంచి రక్షణకు పచ్చిరొట్ట ఎరువుల మల్చింగ్ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ క్షేత్ర స్థాయి అధికారి మమత, జైన్ డ్రిప్ డీసీఓ



సురేష్, డీలర్ వెంకటేష్, సురేందర్, రైతుల ధనుంజయ్, ఉపేందర్ రెడ్డి, రాజిరెడ్డి, మేరి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న కెఎల్ఆర్

*పెద్దవూర, మే 28 (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పూరే సైదులు శివాని కుమారుడి పుట్టిన రోజు వేడుకల్లో మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పబ్బు గిరి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, బొడ్డు వెంకట్, ఉర వెంకన్న, కోట అంజి, కాటేపల్లి వెంకటయ్య, నడ్డి లక్ష్మయ్య, కిలారి మురళి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలి

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*



శ్రీ హనుమాన్ జన్మ దినోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలని తుర్కపల్లి శ్రీ హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూన్ 1వ తేదీన తుర్కపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జన్మదినోత్స వానసనన పురస్కరించుకొని శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పద్మ కుటుంబానికి భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ రూ.5వేలు ఆర్థిక సహాయం

*మాడ్గులపల్లి (ప్రభాతవార్త):*



మండలంలోని తోపుచర్ల గ్రామంలో ఈనెల 18న బ్రేన్ డెడ్‌కు గురై కోమాలోకి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు వల్లపుదాసు పద్మ కుటుంబాన్ని మంగళవారం తోపుచర్ల గ్రామానికి చెందిన భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు వల్లపుదాసు కాంతయ్య-యల్లమ్మ, కుటుంబ సభ్యులు అకాష్, వినయ్‌లకు భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపుదాసు యేసు శంకర్, జనార్ధన్, శ్రీకాంత్, జగన్‌లతోపాటు భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో వీర సావర్కర్ జయంతి వేడుకలు

*మోత్కూర్ (ప్రభాతవార్త):*

మోత్కూర్ బీజేపీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వీర సవర్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, జక్క మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్, ప్రధాన కార్యదర్శులు చేకూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# మంథని రేషన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్సు పోలీసుల నిఘా

– వారం రోజుల్లో వంద క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

– రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతం నుండి విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమరవాణా యధేచ్ఛగా జరుగుతున్న నేపథ్యంలో రోజురోజుకు రేషన్‌బియ్యం పట్టు బడటంతో మంథని ప్రాంతంలోని రేషన్ దుకాణలపైన టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కేవలం వారం రోజుల లోపునే మంథనిలో వంద క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడటం చూస్తే ఏమేరకు ఇక్కడి నుండి రేషన్‌బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నా రో తెలుస్తుంది. మండలంలోని రేషన్ దుకాణాల్లో నుండి బియ్యం మాఫియా బియ్యాన్ని సేకరించి రహస్య గోదాముల్లో నిల్వచేసుకుంటూ ఆటో ట్రాలీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. మంథనిలో గత



కొంత కాలంగా యధేచ్ఛగా నిరాటంకంగా సాగుతున్న అక్రమ రేషన్‌బియ్యం వ్యవహారంతో అధిక లాభాలు వస్తున్నాయని భావించి మరికొంత మంది వ్యక్తులు కూడ రేషన్‌బియ్యం దందా చేపట్టడంతో రెండు వర్గాల మధ్య విభేదాలు వచ్చి ఒకరి బియ్యాన్ని మరోకరు పోలీసులకు పట్టిస్తున్నారు. దీనితో పోలీసులు అప్రమత్తమైన మంథని ప్రాంతంలో జరుగుతున్న రేషన్‌బియ్యం అక్రమ రవాణాపై టాస్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక నిఘాపెట్టి ఉక్కుపాదం మోపుతున్నారు. దీనిలో భాగంగా గత వారం రోజుల వ్యవధిలో మంథని పట్టణ ప్రాంత శివారులో మూడు చోట్ల, సిరిపురంలో, గంగాపురి, లైన్‌గడ్డ ప్రాంతంలో రేషన్ బియ్యం నిల్వలను పోలీసులు పట్టు కున్నారు. పట్టుకున్న బియ్యం 100 క్వింటాళ్లపై చిలుకు ఉండటం విశేషం. మంథని మండలం లోని రేషన్ దుకాణాల్లో నుండి పేదలకు చేరాల్సిన రేషన్‌బియ్యం దళారుల పాలు కాకుండా ఉండటానికి రెవెన్యూ, పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి బియ్యం రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా మంథని ప్రాంతంలో అక్రమంగా రేషన్‌బియ్యం ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న వ్యవహారంపై రామగుండం సీపీ ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం, ఈమేరకు టాస్క్‌ఫోర్సు పోలీసులు ఇక్కడ నిఘా ఏర్పాటు చేశారు. రేషన్‌బియ్యం అక్రమంగా తరలించే వారి వివరాలు పోలీసులకు అందించా లని గ్రామాల్లో ప్రజలకు పోలీసులు వివరిస్తున్నారు.

# సచ్చునూరులో యువకుడి కిడ్నాప్ కలకలం

–మానేరు వాగులో మృతదేహం లభ్యం

–అతికిరాతకంగా హత్య చేసిన దుండగులు

–12గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహం కనుగొన్న పోలీసులు





**మానకొండూర్, ప్రభాతవార్త :** ఓ యువకుడిని హత్యచేసిన సంఘట మానకొండూర్ మండలంలో కలకలం రేపింది. గ్రామస్థులు, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్‌రెడ్డి(20)అనే యువకుడిని మంగళవారం ఊటూరు గ్రామంలోని శివాలయం వద్ద తెల్లవారు జామున సుమారు 6గంటల సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి చితకబాదారు. వారు కొట్టిన దెబ్బలు తట్టుకోలేక ప్రశాంత్‌రెడ్డి పక్కన ఉన్న పాడుబడిన బావిలో దూకాడు. అయిన వదిలి పెట్టకుండా బావిలో నుండి ప్రశాంత్‌రెడ్డిని బయటకు తీసి కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు. ఈ విషయమై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ, మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ గ్రామానికి చేరుకొని, జరిగిన సంఘటన విషయమై పరిశీలించారు. గ్రామాలలోని సీసీ కెమెరా ఫుటేజిని పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామశివారులోని మానేరు నదిలో ప్రశాంత్‌రెడ్డి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు గుర్తించారు. మృతుని తల్లిదండ్రులు రామవ్వ, రఘునాథరెడ్డిలు దాదాపు పది సంవత్సరాల క్రితమే మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు. అతనికి సోదరుడు ఉన్నాడు. మృతుని తల్లిదండ్రుల నుండి వచ్చినటువంటి ఒక ఎకరం వ్యవసాయ భూమి ఉండడంతో దాన్ని సాగుచేసుకుంటూ ప్రశాంత్‌రెడ్డి జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. నిందుతులు ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

–పోలీసులు దాదాపు 12గంటల గాలింపు

–మానేరువాగులో మృతదేహం లభ్యం

గుర్తుతెలియని వ్యక్తిని కిడ్నాప్ చేసినట్లు సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ ఏసీసీ వెంకటరమణతో పాటు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ఊటూరు, వేగురుపల్లి గ్రామశివారులోని పరిసర ప్రాంతాలను సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు 12గంటలకు పైగా గాలింపు చర్యలు చేపట్టి, చివరికి పెద్దపల్లి గ్రామ శివారులోని పెద్దపల్లి జిల్లా గర్రెపల్లి-వేగురుపల్లి గ్రామశివారులోని మానేరువాగులో కిడ్నాప్‌కు గురైన వ్యక్తి మృతదేహం ఆచూకీ కనుగొన్నారు. గుర్తుతెలియని దుండగులు యువకుడిని అతికిరాతకంగా హత్య చేశారు. హత్యకు గల కారణాలు తెలియరాలేదు. యువకుడి హత్య కేసులో అనుమానితులను కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ఉత్తమ అవార్డు అందుకున్న గర్వంతో పట్టించుకోని అభివృద్ధి పనులు

– ఎక్కడికక్కడే చెట్లతో కురుకుపోయిన డ్రైనేజీలు

–- డ్రైనేజీలు శుభ్రం చేయాలని గ్రామస్థుల డిమాండ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామం గ్రామపంచాయతీ ముందే కూలిపోయిన డ్రైనేజీ, ఆ డ్రైనేజీలలో చెత్తాచెదారం, మట్టితో, పిచ్చి మొక్కలతో కూరుకుపోయి మురుగునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండి దుర్వాసన వస్తున్న అధికారులు చర్యలు చేపట్టడం లేదని గ్రామస్థులు వాపోపుతున్నారు. వారు మాట్లాడుతూ... ఈ డ్రైనేజీలతో దోమల బెడద ఇంత ఇబ్బంది ఉంటే రానున్నది వర్షాకాలం ఉన్నందున చిన్నపిల్లలు, వృద్ధులకు విష జ్వరాలు సోకి ఆసుపత్రులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం లేదని కళ్ళముందే కనిపిస్తుందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయని, కానీ కొదురుపాక గ్రామంలో కార్యదర్శి గ్రామపంచాయతీ అధికారంలో చేతిలో ఉన్న పారిశుద్ధ్య పనులు గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అయినా మేము చెప్పినా కూడా గ్రామ సెక్రటరీ పట్టించుకోవడం లేదని, తద్వారా



గ్రామంలోని సమస్యలు పరిష్కారం కాకుండా పారిశుద్ధ్య పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డ్రైనేజీ కాల్వలోకి మట్టి కొట్టుకుపోవడం వల్ల ఎక్కడికక్కడే మురికి నీరు నిలిచిపోయి సంవత్సరాలు తరబడి చెత్తాచెదారంతో పిచ్చి చెట్లతో డ్రైనేజీలు మట్టితో కూరుకు పోయాయని, మురికి నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైందని తద్వారా ప్రజలు విషజ్వరాలకు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చెత్తాచెదారంతో కూరుకుపోయిన డ్రైనేజీ లను శుభ్రం చేయించాలని కోరారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎల్లమ్మ జోగు కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించారు. మరుసటి రోజున పోచమ్మ బోనాలు సోమవారం పుట్టద్వాని, ఘటం కుండ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పంబలవారు జమటకం చప్పుడు అదే విధంగా డప్పు చప్పుళ్ళ మధ్య శివసత్తుల పూనకాలతో టపాకాయలు కాల్చి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలతో పాటు బలిగంపను రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ గుడికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి బోడకుంటి చిన్నస్వామి, ఆలయ చైర్మన్



ఐలు స్వామి గౌడ్, సంఘం సభ్యులు ఒల్లాల శంకరయ్య, మార్క సదా నందం, మాచర్ల కొమురయ్య, మార్గ సతీష్, బండారి కుమార్, భూసారపు కనకయ్య, శ్రీపతి శ్రీనివాస్ గౌడ్, సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు

రాయికల్, ప్రభాతవార్త:

ఎన్‌టీఆర్ 101వ జయంతి ఉత్సవాలను రాయికల్ మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్‌టీఆర్ 1982లో తెలుగుదేశం స్థాపించి ఆంధ్రప్రదేశ్ నలుమూలల చైతన్య రథంపై తిరిగి అలుపెరుగని పోరాటం చేసి రికార్డు స్థాయిలో 9 నెలల కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఎన్‌టీఆర్ఎ ముఖ్యమంత్రి



అయిన వెంటనే పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని భారతదేశంలోనే తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రజల వద్దకు పరిపాలన చేరువవ్వాలని మండలాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోర గణేష్, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, సురకంటి చిన్నరాజారెడ్డి, అబ్దుల్ సకూర్, అబ్దుల్ హఫీజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

–- వ్యవసాయ విస్తరణ అధికారి అనూష

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి అనూష తెలిపారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి, నాగయ్యపల్లి గ్రామ రైతులు వానాకాలం విత్తనం కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశం పైన ఆ గ్రామాల గ్రామపంచాయతీల వద్ద రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి చేని అనూష అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.... రైతులు ఆధీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, లూజ్ విత్తనాలు కొనుగోలు చేయకూడదని రైతులకు సూచించారు. అలాగే విత్తన పంట కాలం పూర్తి అయ్యే వరకు విత్తనాలు కొనుగోలు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. ఆయిల్ ఫాం పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ ఫాం పంట సాగు చేయుటకు ప్రభుత్వం



అందించే రాయితీల గురించి కూడా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి మాజీ సర్పంచ్ తంపుల సుమన్, రైతులు జాగీర్ సురేష్, లక్కం తిరుపతి, తోట్ల మహేష్, మనుపటి నర్సయ్య, తిరుపతి, పరశురాములు, పండుగు రాజయ్య, జంగం చంద్రమౌళి, చెట్టిపల్లి నరేష్, గొడుగు దేవయ్య, సుంక మల్లేశం, గోపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 15లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## లేనిపక్షంలో చర్యలు కలెక్టర్ వెంకట్రావు




**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఖరీఫ్ సీజన్ 23-24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని జూన్ 15లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరన ఎస్. వెంకట్రావు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టరన సమావేశ మందిరం నందు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సీఎంఆర్ రైతు డెలివరీ పై సమీక్షిచారు. సీఎంఆర్ రైస్ డెలివరీ జూన్ 15 కల్లా పూర్తి చేయాలని నిర్ధేశత సమయంలోగా మిల్లుల వారిగా తమ కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. సీఎంఆర్ బకాయి ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ అప్పగించకపోతే అట్టి మిల్లులపై తగు చరనయలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజు సమావేశానికి రాని రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్‌కు అప్పగించకపోతే అట్టి మిల్లులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజు సమావేశానికి రాని రైస్ మిల్లుల యజమానులకు రెవెన్యూ సమన్స్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్‌కు కలెక్టర్ ఆదేశించారు. మిల్లుల వారిగా వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి డిఎస్ఓ మోహన్ బాబు, సివిల్ సప్లై డిఎం రాములు డిఎం మార్కెటింగ్ సోమశేఖర్ శర్మ ఏఎస్ఓ పుల్లయ్య కోదాడ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సెక్రెటరీ, మధు, జయప్రకాష్, సూర్యాపేట సెక్రెటరీ చంద్రశేఖర్, డిటిసిఎస్‌లు రామ్రెడ్డి, రాజశేఖర్, నాగలక్ష్మి, విజయ శేఖర్, 50 మిల్లులకు చెందిన యజమానులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ గోప్యతను కాపాడాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** కౌంటింగ్ గోప్యతను కాపాడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కె.జెండగే కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి జూన్ 4వ తేదీన స్థానిక ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించనున్న కౌంటింగ్‌ను పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఉదయం పూట తుంగతుర్తి, మునుగోడు, ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంట్లు, మధ్యాహ్నం భువనగిరి, ఆలేరు, నకిరేకల్, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టరు వారితో మాట్లాడుతూ.. కౌంటింగ్ విధులలో కౌంటింగ్ గోప్యతను కాపాడాలని, ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను తప్పకుండా పాటించాలని, నిష్పక్షపాతంగా, పారదర్శకతతో కౌంటింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. తిరిగి జూన్ 2న రెండవ విడత శిక్షన ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని, కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకు తమకు కేటాయించిన టేబుళ్ల వద్ద సిద్ధంగా ఉండాలని, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈవీఎం యంత్రాల సీల్ తీయాలని, పోలైన ఓట్లను అభ్యర్థి వారిగా ప్రదర్శించాలని, పొలైన ఓట్ల వివరాలను సరిగా నమోదు చేయాలని, పూర్తి అప్రమత్తతో పారదర్శకంగా కౌంటింగ్ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారి ముప్పై ఐదు రోజుల హుండీ ఆదాయం










**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారి 35 రోజుల హుండీ లెక్కించిన ఆలయ అధికారులు కొండ క్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఎస్పీఎఫ్ సిబ్బంది అత్యంత భద్రత మధ్య ఆయల అధికారులు సిబ్బందితో ఉండి లెక్కించగా స్వామివారి ఆదాయం 3,93,88,092 రాగా మిశ్రమ బంగారు 174 గ్రాములు వచ్చింది. మిశ్రమ వెండి 7 కిలోలు రాగా, విదేశీ రూపాయలు 1359 అమెరికా డాలర్లు, 25 ఆస్ట్రేలియా డాలర్లు, 55 ఇంగ్లాండ్ ఫౌండ్స్, 65 యూఏఈ దిరమ్స్, 1 మలేసియా రింగిట్స్, 20 యూరప్ యూరోలు, 10 నేపాల్ రుపిస్, 30 కెనడా డాలర్స్, 66 సౌదీ అరేబియన్ రియల్, 50 సింగపూర్ డాలర్స్, 5 స్కాట్లాండ్ పౌండ్‌లు, 10 మాల్దీవ్స్ రుఫీయ, 2000 మయన్మార్ క్యాట్‌లు, 2 కువైట్ దినర్, 1 కతర్ రియల్, 20 థాయ్ బాట్, 1 మలేసియా రైంగిట్, 10 బంగ్లాదేశ్ టాకాలు వచ్చినట్లుగా యాదాద్రి ఆలయ కార్యనిర్వాహన అధికారి భాస్కర్ రావు తెలిపారు.

# నాటు తుపాకుల కలకలం

## పోలీసులు 3తుపాకులు స్వాధీనం



**పెద్దఅడిశర్లపల్లి, మే28, ప్రభాతవార్త:** గుడిపల్లి మండలంలోని ఘనపురం గ్రామశివార్లలోని పెద్దమ్మతల్లి గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు నాటు తుపాకులను దాచి ఉంచిన ఘటన స్థానిక గ్రామ ప్రజలలో కలకలం సృష్టించిన సంఘటన మంగళవారం నాడు మండలంలో చోటు చేసుకుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామసమీపంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో దాచిన మూడు నాటు తుపాకులను గ్రామస్తులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం తెలపడంతో పోలీసులు వెంటనే ఘటన స్థలాన్నికి చేరుకొని మూడు నాటు తుపాకులు స్వాధీనం చేపుకున్నారు, గుర్తు తెలియని వ్యక్తులు వీటిని అనుమతులు లేకుండా అటవీ జంతువులను వేటాడేందకు వినియోగిస్తూ ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు, గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చెరువు భూమిపై అక్రమార్కుల కన్ను..!

## మూడు ఎకరాలకు పైగా ఆక్రమణ

## చెరువులోని చెరువు మట్టితో పొలాలుగా ఏర్పాటు

## చెరువు భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## పాలవరం చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డీఈఈ



**అనంతగిరి ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలవరం గ్రామ శివారులో గల చెరువుపై కొంతమంది అక్రమార్కుల కన్ను పడింది. సుమారు మూడు ఎకరాలకు పైగా చెరువును కబ్జా చేసి చెరువు మట్టితో పొలాలుగా ఏర్పాటు చేసుకొని సోమ్ము చేసుకుంటున్నారు. ఇదే విషయం ఆ నోట, ఈ నోట పడి కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో అధికారుల యంత్రాంగాన్ని కలెక్టర్ ఆదేశించడంతో కదిలిన సంబంధిత ఇరిగేషన్ డీఈఈ, ఏఈలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చెరవు భూమిని ఆక్రమించి పొలాలుగా ఏర్పాటు చేసుకుంటున్న కొంతమందిని పిలిచి హెచ్చరించామని తెలిపారు. ఇలాంటి ఆక్రమణ చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. పొలాలు ఏర్పాటు చేసుకున్న చెరువు మట్టిని రెండు రోజుల్లోపు తిరిగి చెరువు కట్టకు పోయాలని ఆదేశించామని తెలిపారు. మరోసారి చెరువు భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలవరం చెరువకు రెవెన్యూ సర్వేయరన పూర్తిస్థాయిలో హద్దులు ఏర్పాటు చేస్తే చెరువును సంరక్షించుకుంటామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

# బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** ప్రశాంతంగా ముగిసిన ఖమ్మం వరంగల్ నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియకి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాలెట్ బాక్స్‌లు అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా 24/7 సాయుధ రక్షణలో ఉంటూ ప్రహర కాస్తూ, సిసిటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షంచ బడుతుంది అన్నారు.